ప్రజాశక్తి

ఆదివారం 4 ఆగస్టు 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నామినేటెడ్ పదవులకు పైరవీలు

◆ విడివిడిగా కూటమి పార్టీలు జాబితా తయారు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పార్టీల్లో నామినేటెడ్ పోస్టుల కోసం పైరవీలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీ నియోజకవర్గానికి వంద మంది పేర్లు ఇవ్వాలని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు టిడిపి అధిష్టానం సూచించింది. గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసిన నాయకులను గుర్తించి, వారి వివరాలను పార్టీ రూపొందించిన ఫార్మెట్‌లో పంపించాలని తెలిపింది. నామినేటెడ్ పోస్టులకు కొన్ని పేర్లు టిడిపి నాయకత్వం తయారుచేస్తుండగా, జనసేన, బిజెపి కూడా తమ పార్టీ క్యాడర్ పేర్లను పార్టీ రాష్ట్ర నాయకత్వానికి పంపే పనిలో ఉన్నాయి. జిల్లాలోని అనకాపల్లి, పాయకరావుపేట, నర్సీపట్నం, యలమంచిలి, చోడవరం, మాడుగుల, పెందుర్తి నియోజకవర్గాల్లో పాయకరావుపేట, నర్సీపట్నం, చోడవరం, మాడుగులలో టిడిపి, యలమంచిలి, అనకాపల్లి, పెందుర్తిలో జనసేన గెలిచాయి. అనకాపల్లి బిజెపి ఎంపీ సిఎం రమేష్ తమ పార్టీ కార్యకర్తల పేర్లను నామినేటెడ్ పదవుల కోసం తయారుచేస్తున్నారు. నామినేటెడ్ పదవులన్నీ టిడిపి నాయకత్వానికి లభిస్తే, జనసేన, బిజెపి కార్యకర్తలు నిరాశకు గురవుతారని పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వకపోతే నియోజకవర్గాల్లో పట్టుకోల్పాతామని కూటమి పార్టీలు తమ పార్టీ నాయకత్వం వద్ద వాదిస్తున్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకున్న యలమంచిలి, మాడుగుల, అనకాపల్లి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు ప్రగడ నాగేశ్వరరావు, పైలా ప్రసాదరావు, పీలా గోవింద సత్యనారాయణకు కార్పొరేషన్ పదవులు లభిస్తాయని భావిస్తున్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబుకు గుర్తింపు గలిగిన నామినేటెడ్ పదవి చంద్రబాబు ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. నామినేటెడ్ పదవుల్లో తమ పార్టీ కేడర్‌కు గుర్తింపు ఇచ్చేలా జనసేన అధినేత పవన్ కల్యాణ్ వద్ద పట్టుబట్టి సాధించుకోవాలన్న ఆలోచనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలున్నారు. ఎన్నికల్లో టిడిపి వదులుకున్న నియోజకవర్గాల్లో టిడిపి క్యాడర్‌కు పదవులు ఇవ్వకపోతే రాజకీయ నష్టం జరుగుతుందని జిల్లా టిడిపి నాయకత్వం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. నామినేటెడ్ పదవులు కూటమి పార్టీల్లో అంతర్గత వైరం పెంచడానికి దారితీసేలా ఉన్నాయి.

స్థాయీ సంఘం ఎన్నికల బరిలో 20 మంది

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నట్లు అదనపు కమిషనర్ ఎస్ఎస్.వర్మ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. స్థాయీ సంఘం ఎన్నికలకు 20 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని, శనివారం మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్ పత్రాలను ఎవరూ ఉపసంహరించుకోనందున, నామినేషన్ వేసిన 20 మంది అభ్యర్థులూ పోటీలో ఉన్నారని పేర్కొన్నారు. సంబంధిత అభ్యర్థుల జాబితాను జివిఎంసి ప్రధాన కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు.

కుసులవాడ మైనింగ్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

◆ఎర్రమట్టి దిబ్బల తవ్వకాలపై విచారణ జరపాలి

◆సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులవాడలో మైనింగ్ నోటిఫికేషన్ రద్దుచేయాలని, ఎర్రమట్టిదిబ్బల తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్‌చేశారు. భీమిలి ఎర్రట్టిదిబ్బల త్రవ్వకాలకు, కుసులవాడ మైనింగ్ తవ్వకాలకు వ్యతిరేకంగా సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన శనివారం జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో లోకనాథం మాట్లాడుతూ, కార్పొరేట్ శక్తుల నుంచి విశాఖజిల్లా ప్రజలను, పర్యావరణాన్ని రక్షించుకునేందుకు ఉద్యమాలకు విశాఖ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని గత ఇరవై ఏళ్లుగా పాలకులు చెబుతున్నా, వాస్తవానికి అభివృద్ధి ముసుగులో మైనింగ్, భూ దందా వ్యాపారం కార్పొరేట్ శక్తులతో కలిసి పాలకవర్గాలు చేపడుతున్నాయని ధ్వజమెత్తారు. విశాఖ బీచ్ సిఆర్‌జెడ్ జోన్‌లో ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. కుసులవాడ గ్రామ సర్వే నెంబరు 104లో క్వార్ట్ జైట్, రఫ్ స్టోన్ గ్రావెల్ మిగతా 2లో..

ధర్నాలో పాల్గొన్న లోకనాథం, జగ్గునాయుడు తదితరులు

ప్రమాదంలో బ్రెయిన్ డెడ్

అవయవ దానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు

▶ వార్త 5లో..

దశల వారీగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా

▶ వార్త 2లో..

రక్షణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

▶ వార్త 4లో..

ముగిసిన ఫిల్మ్ యాక్టింగ్ వర్క్‌షాప్

ఫిల్మ్ యాక్టింగ్ వర్క్‌షాపులో మాట్లాడుతున్న ఎఫ్ఎం బాబాయ్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన వైజాగ్ షార్ట్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ మూడు రోజులు పాటు నిర్వహించిన ఫిల్మ్ యాక్టింగ్ వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. మూడవ రోజు కార్యక్రమంలో ప్రముఖ రంగస్థలం నటుడు, దర్శకులు డాక్టర్ మీగడ శశిభూషణ్ స్వామి పాల్గొని నటనలో మెళకువలతో పాటు నవరసాలు, అభినయాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం వైజాగ్ షార్ట్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ఇమ్మందీశ్వరరావు, శంకర్ దర్శకత్వంలో నిర్మించిన శకునం లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం మూడు రోజులు వర్క్ షాప్‌లో పాల్గొన్న కళాకారులు అందరికీ రంగస్థలం సినీ నటులు ఎఫ్ఎం బాబాయ్, రంగ సాయి నాటక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బాదంగీర్ సాయి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. ఈ మూడు రోజులు భోజనాలు ఏర్పాటుచేసిన ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ప్రముఖ ప్రొడ్యూసర్ కంచర్ల అచ్యుతరావుకు అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అశ్రాఫ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు, వైజాగ్ షార్ట్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు వై.అప్పారావు, సహాయ కార్యదర్శి ఉమామహేష్, ఎస్ఎస్.దుర్గ, కుమార్‌రాజ్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

14 స్కూలు బస్సులపై కేసులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : నిబంధనలను ఉల్లంఘించిన 14 స్కూలు బస్సులు, 1 స్కూలు ఆటోపై కేసులు నమోదుచేసినట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ రాజారత్నం తెలిపారు. రవాణా శాఖ చేపట్టిన ప్రత్యేక తనిఖీలు శనివారం నగర పరిధిలోని బీచ్ రోడ్డు, కైలాసపురం, గంభీరం తదితర ప్రాంతాలలో నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. జూన్ 13 నుంచి నేటి వరకు 74 కేసుల నమోదు చేసి 8 బస్సులను సీజు చేసినట్లు వివరించారు. 26 ఆటోలపై కేసులు నమోదు చేసి 5 ఆటోలను సీజు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు బాలాజీ రావు, మన్మోహన్, బి.రాజారావు, మాధవి, దుర్గాప్రసాద్, కె.పార్వతి పాల్గొంటున్నారని తెలిపారు.

ఆదివాసీ వారోత్సవాలను విజయవంతం చేయాలి

ఆదివాసీ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : ప్రపంచ ఆదివాసీ హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకు జరగనున్న ప్రపంచ ఆదివాసీ వారోత్సవాలను విజయవంతం చెయ్యాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోరాబు సత్యనారాయణ పిలుపు నిచ్చారు. ఎంవిపి కాలనీ గిరిజన భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో తీవ్రంగా వెనుకపడ్డ ఆదివాసీ గిరిజనులు సమైక్యంగా పోరాడి తమ హక్కులు సాధించుకుని వాటిని నిలుపుకోవాలని కోరారు. తమ సమస్యలు, సాధక బాధకాలను ఈ వారోత్సవాల్లో చర్చించి తగు నిర్ణయాలు, తీర్మానాలు చేస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజన వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ తీవ్రంగా నష్ట పరుస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం నెలకొల్పుతామని హామీ ఇచ్చి, ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నందువల్ల ఉద్యోగావకాశాలను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రూడ సత్యారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డిప్పల సాంబ మూర్తి, కార్యాలయపు కార్యదర్శి సరమండ గీత, శోభన్ కుమార్, డిపి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

కుసులవాడ మైనింగ్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

మైనింగ్‌కు కేంద్ర ప్రభుత్వ పర్యావరణం, అటవీ రక్షణ మంత్రిత్వశాఖ ఎస్ఓ 1533 నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. కుసులవాడ గ్రామ సర్వే నెంబరు 104లో 7.991 హెక్టార్లలో రఫ్ స్టోన్ గ్రావెల్, క్వార్ట్ జైట్ మైనింగ్‌కు వితర్.ఇన్‌ఫ్రా అండ్ టెక్నాలజీస్ అను కార్పొరేట్ సంస్థకు ఈ భూముల్లో సంవత్సరానికి 34,962 మిలియన్ టన్నులు క్వార్ట్‌జైట్, 1,11,018 మిలియన్ టన్నులు రఫ్‌స్టోన్ గ్రావెల్ మైనింగ్ చేయడానికి అనుమతులివ్వడాన్ని తప్పుపట్టారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఆగస్టు 28న ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు నోటీసులు జారీ చేసిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వాల వలే టిడిపి కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజా తిరుగుబాటును ఎదుర్కోవల్సి వస్తుందని హెచ్చరించారు.

కుసులవాడ కొండ భూములు ధ్వంసం వల్ల పర్యావరణానికి, ప్రకృతికి తీవ్ర నష్టం కలుగడమే కాకుండా ఈ ప్రాంత ప్రజల జీడి, మామిడి, కొబ్బరి తోటలతో పాటు ఇతర పంటలకు అపార నష్టం జరుగుతుందన్నారు. పశు సంపద నష్టపోతుందన్నారు. గాలి, తాగునీరు కలుషితమవుతాయని, కాలుష్య ప్రమాదం పెరుగుతుందని, తుఫాను వంటి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. కుసులవాడ ఎస్‌సి కాలనీ, చిన్నయ్యపాలెం ఎస్‌టి కాలనీ, రేగానిగూడెం, గొల్లలపాలెం, ఇచ్చాపురం తదితర గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రకృతి సంపదను రక్షించాల్సిన ప్రభుత్వాలే విధ్వంసానికి పూనుకోవడం అమానుషం అన్నారు.

పురాతన కాలం నుంచి చరిత్ర కలిగిన ఎర్రమట్టిదిబ్బల తవ్వకాలను అడ్డుకోకుండా ప్రభుత్వ యంత్రాంగ నాటకమాడుతోందన్నారు. రోజూ పత్రికల్లో,టివిల్లో వార్తలు వస్తున్నా పెడచెవిన పెట్టడం దుర్మార్గం అన్నారు. తక్షణమే మైనింగ్ పేరుతో విశాఖ విధ్వంసం నిలుపుదలచేయాలని, కుసులవాడ మైనింగ్ తవ్వకాలు ఆపాలని, ఎర్రమట్టి దిబ్బలను, సాగరతీరాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, బొట్టా ఈశ్వరమ్మ, బి.పద్మ, జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి, బి.రమణి, నరేంద్రకుమార్, ఎం.సుబ్బారావు, రాజు, పైడిరాజు, పి.మణి తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవా హైక్రాస్ జెడ్ ఎక్స్, జెడ్ ఎక్స్ ఓ బుకింగ్‌లు ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఇన్నోవా హైక్రాస్ జెడ్ ఎక్స్, జెడ్ ఎక్స్ ఓ గ్రేడ్ మోడళ్ల బుకింగ్‌లను తిరిగి ప్రారంభించినట్లు టయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) సంస్థ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. శనివారం ఉదయం మద్దిలపాలెంలోని షోరూమ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విడుదల చేసినప్పటి నుంచి ఇన్నోవా హైక్రాస్ అపూర్వ స్థాయిలో కస్టమర్ స్పందనను అందుకుందని తెలిపారు. సెల్ఫ్ ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వేరియంట్, గ్యాసోలిన్ వేరియంట్ రెండింటిలోనూ లభ్యమయ్యే ఇన్నోవా హైక్రాస్, దాని ఆకర్షణీయత, అధునాతన సాంకేతికత, సౌలభ్యం, భద్రతా లక్షణాలతో ఎక్కువ మంది కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

మెడికవర్‌లో హెర్నియాపై సదస్సు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: వెంకోజీపాలెంలోని మెడికవర్ హాస్పిటల్‌లో హెర్నియా వ్యాధిపై రెండు రోజులు నిర్వహించే సదస్సు శనివారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా దిశా ఎసిపి సిహెచ్. వివేకానంద హాజరై సదస్సును ప్రారంభించారు. చీఫ్ కన్సల్టెంట్ జనరల్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కె.తిరుమలప్రసాద్ ఆధ్వర్యాన నిర్వహించే ఈ సదస్సులో ఓపెన్ ఆపరేషన్స్ పాత ట్రెడిషన్‌ను పక్కనపెట్టి లేటెస్ట్ రోబోటిక్ టెక్నాలజీతో చేసే విధానాన్ని యువ డాక్టర్లకు వివరించారు. హెర్నియా సమస్యకు సర్జరీ చక్కని మార్గం అన్నారు. ఈ సదస్సులో మెడికవర్ హాస్పిటల్స్ రీజినల్ డైరెక్టర్ ఎన్ పద్మజ, డాక్టర్ బిబి దాస్, డాక్టర్ జెసి.నాయుడు, డాక్టర్ శివశంకర్, డాక్టర్ పిఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ ఎంవివిఎస్.బాపారావు, డాక్టర్ దీపక్ సుబ్రమణ్యం, వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది సర్జన్లు పాల్గొన్నారు.

మిలీనియం సాఫ్ట్‌వేర్ క్యాంపస్ డ్రైవ్‌లో 97 మందికి ప్లేస్‌మెంట్ అర్హత

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: విశాఖపట్నంలోని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యాన నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 97 మంది ప్లేస్‌మెంట్ అర్హత పొందారని సంస్థ సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ ప్రకటించారు. ఆర్కిటెక్చరల్ ఇంజినీరింగ్ కన్స్ట్రక్షన్, జియోస్పేషియల్ సొల్యూషన్స్‌లో జూనియర్ జిఐఎస్ ఇంజినీర్ ఉద్యోగాలకు సంబంధించి విశాఖపట్నంలోని అరోవానా ఇంజినీరింగ్, సర్వే సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. డిప్లమో/ బిటెక్ (మెకానికల్/సివిల్) అభ్యర్థులు 97 మంది ప్లేస్‌మెంట్ పొందారని పేర్కొన్నారు.

దశల వారీగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా

జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఎపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ జిల్లా యూనిట్లు శనివారం కలెక్టర్‌కు పలు అంశాలతో కూడిన వినతిపత్రం సమర్పించాయి. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఎపిడబ్ల్యుజెఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ జర్నలిస్టుల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ రూ.1250 మెడిక్లెయిమ్ చెల్లించాలని కోరగా సిఎస్ఆర్ నిబంధనలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్లను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, ఫీజు రాయితీ, జిల్లా స్థాయిలో అటాక్స్ కమిటీలు ఏర్పాటుపై ప్రభుత్వ పరముగా తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, మదన్, ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, ఉపాధ్యక్షులు ఎస్.రామకృష్ణ, గొడబ రాంబాబు నాయుడు, కడలి రాజేంద్రప్రసాద్, చిరంజీవి, మోహన్ తదితరులు ఉన్నారు.

స్థానిక పత్రికల సమస్యల పరిష్కారానికి ఎపిడబ్ల్యుజెఎఫ్ కృషి

స్థానిక పత్రికల సమస్యలను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ గట్టిగా కృషి చేస్తుందని గంట్ల శ్రీనుబాబు చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ఎపి ఎన్జీవోల సంఘం కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా చిన్న, మధ్య, పీరియాడికల్స్ సంపాదకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక పత్రికలకు అక్రిడిటేషన్లు, ప్రకటనలు, న్యూస్ ప్రింట్ వంటి సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో గట్టిగా కృషి చేస్తామని చెప్పారు. త్వరలో డెస్క్ జర్నలిస్ట్‌ల అసోసియేషన్‌ను ఫెడరేషన్‌కు అనుబంధంగా ఏర్పాటు చేస్తామని గంట్ల శ్రీను బాబు ఈ సందర్భంగా ప్రకటించారు.

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జర్నలిస్టుల నాయకులు

22వ వార్డులో దుకాణాల తొలగింపు

మూర్తియాదవ్‌కు వ్యతిరేకంగా చిరు వ్యాపారుల నిరసన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి 22వ వార్డులోని దుకాణాలు, బడ్డీలను హైకోర్టు ఆదేశాలను జివిఎంసి సిబ్బంది, పోలీసులు శనివారం తొలగింపు చేపట్టారు. ఆంధ్ర బ్యాంకు రోడ్డు నుంచి కళాభారతి రోడ్డు వరకు దుకాణాలు తొలగించడానికి జెసిబిలు, లారీలను తీసుకొచ్చారు. ఉదయం పూట వ్యాపారాలు చేసుకుంటున్న చిరువర్తకులు జివిఎంసి, పోలీసు బలగాన్ని చూసి ఒక్కసారిగా బెంబేలెత్తిపోయారు. జెసిబిలతో దుకాణాలు బలవంతంగా తీయడంతో బెదిరిపోయారు. నేల మట్టమవుతున్న దుకాణాలు చూసి తమ బతుకులు బుగ్గిపాలు అవుతున్నాయని రోదన చెందారు. తమకు దుకాణాలే జీవనాధారమని, తొలగించొద్దని అధికారులకు వారంతా ప్రాధేయపడ్డారు. వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ వేసిన కేసు ఆధారంగానే కోర్టు ఆదేశాలు వచ్చాయని, తొలగించక తప్పదని అధికారులు చెప్పడంతో ఏమి చేయాలో తెలియక స్థానిక టిడిపి నాయకులకు తమ మొర వినిపించారు. ఓట్లేసి గెలిపించిన కార్పొరేటర్ తమ బతుకులను నాశనం చేస్తున్నాడని రోధించారు. టిడిపి నాయకుడు బొట్ట వెంకటరమణ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే జివిఎంసి అధికారులకు ఫోన్ చేయడంతో వారు వెనుదిరిగారు.

హైకోర్టు ఆదేశాల మేరకు తన వార్డులో బడ్డీలు, తోపుడు బళ్ల తొలగించకపోతే కంటెమ్ట్ కింద కేసు వేస్తానని జివిఎంసి అధికారులకు పీతల మూర్తి యాదవ్ ఫోన్ చేసి బెదిరించడంతో మధ్యాహ్నం మరలా జివిఎంసి సిబ్బంది చేరుకొని తొలగించడానికి ప్రయత్నించారు. జెసిబికి అడ్డుగా చిరుకార్మికులు కూర్చొని నిరసన తెలిపారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను విరమించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను నిలిపివేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యాన చేపట్టిన నిరవధిక నిరసన దీక్ష శనివారం నాటికి 1225వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంగవరం పోర్టును అదానికి అప్పగిస్తూ జగన్ ప్రభుత్వం చేసిన ఒప్పందాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేయించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వాలు ఉన్నాయని, వెంటనే స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే కార్మిక ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్‌కు క్యాప్టివ్ మైన్స్‌ను కేటాయించాలని కోరారు. ఈ దీక్షలో ఎఐటియుసి నాయకులు జి.వామనమూర్తి, కోటా సత్తిబాబు, కె.సత్యనారాయణ, కె.ఆనందు, ఎస్.మధు, ఎల్.వెంకటేష్, సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ కళాశాలలు ఆదివారం సెలవు పాటించాల్సిందే : ఆర్ఐఓ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని యాజమాన్యాల ఇంటర్మీడియట్ కళాశాలలు ఆదివారం, రెండో శనివారం, ఇతర ప్రభుత్వ సెలవు దినాల్లో తెరవడానికి వీల్లేదని, సెలవులు పాటించాల్సిందేనని ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ పి.మురళీధర్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఏ కళాశాలకూ మినహాయింపులు ఉండబోవని స్పష్టంచేశారు. వీటిని పర్యవేక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, ఉల్లంఘించిన కళాశాలల గుర్తింపు రద్దుతో పాటు వివిధ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాపై తప్పుడు ప్రచారం మానుకోండి

మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: తనపై తప్పుడు ప్రచారాలను మానుకోవాలని విశాఖ మాజీ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ కోరారు. ఈనాడు పత్రికలో గత నాలుగు రోజులుగా వస్తున్న కథనాలపై స్పందిస్తూ శనివారం మధ్యాహ్నం ఆయన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. గతంలో తన కుటుంబంపై జరిగిన కిడ్నాప్ వ్యవహారాన్ని మరలా బయటకు తీస్తూ తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారన్నారు. కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడు హేమంత్‌కు తనకు వ్యాపార లావాదేవీలు ఉన్నాయని, 12 ఇళ్ల స్థలాలు, 5 కార్లు, 5 విల్లాలు ఇచ్చానని, రాసిన వార్తల్లో వాస్తవం లేదన్నారు. అతనితో తనకు అసలు పరిచయమే లేదని తెలిపారు. కేవలం డబ్బు కోసం మాత్రమే తన కుమారుడిని, భార్యను, స్నేహితుడు జీవీని బంధించాడని చెప్పారు.

సిరిపురం కూడలి మూసివేతకు సంబంధించి తనపై నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. 60:40 నిష్పత్తితో తాను ఆ స్థలాన్ని డెవలప్‌మెంట్‌కు తీసుకున్నానని చెప్పారు. కూర్మన్నపాలెంలో నిర్మించిన వెంచర్‌పై వచ్చిన ఆరోపణలకు స్పందిస్తూ స్థలం యజమానులకు 170 ప్లాట్ లతోపాటు రూ.పది కోట్లు చెల్లించినట్లు తెలిపారు. హయగ్రీవ సంస్థకు చెందిన జగదీశ్వరుడుకు తనకు ఎటువంటి సంబంధం లేదన్నారు.

IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
OS 928/2023

Between:
Veeramalla Koteswara Rao
...Plaintiff
And:
Pappala Mahalakshmi and 4 others
...Defendants

NOTICE

To,
Bhimala Syamala Devi, W/o Satyanandam, Hindu, aged 50 years, residing at M/s Surya Enclave, D.No.6-14-3/1, Second floor, East Point Colony, Chinna Waltair, Near Mental, Hospital, Visakhapatnam-17

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you (Defendant-4) and the same stands posted to 22-08-2024 at 10:30 AM. for your appearance, on that day you are personally or through an Advocate attend before the Honourable Court at 10:30 AM failing which the matter will heard and determined in your absence exparte as per law.

J.V.RAGHAVENDRA RAO
ADVOCATE
VISAKHAPATNAM,
Ph:9440287526

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.P.No. 27 /2024.

Between:
1. Sri. Mahanti Trinath, S/o. Surendra, Hindu, aged about 43 years, Residing at D?No. 7-237, Karnala Veedhi, Old Gopalapatnam, Visakhapatnam-530027. Aadhar No. 8462 8081 4344.
2. Smt. Mahanti Manju, W/o. Surendra, Hindu, aged about 38 years, Residing at Door No. 7-237, Karnala Veedhi, Old Gopalapatnam, Visakhapatnam-530027, Aadhar No. 3071 5186 9895

. . . Petitioners / Debtors

And:
1. Smt. Dadi Syamala W/o Dadi Venkata Ramana, Hindu, aged 50 years, Residing at D.No., 7-31, Near Sai Baba Temple, Gopalapatnam, Visakhapatnam-530029.
2. Sri. Rambhukta Vasu, S/o. Narayanarao, Hindu, Residing D.No. 2-195, Main Road, Dampuram, Ramalayam near, Vijayanagaram, Andhrpradesh-535145.
3. Sri. Kalla Suresh, S/o late Kalla Easwarao, Hindu, aged 29 years, residing at D.No. 11-117, Ramakrishna nagar, Gopalapatnam, Visakhapatnam-530027.
4. Smt. Pureddy Sridevi, W/o Vasu, aged about 32 years, Hindu, Residing D.No. 58- 19-48/1, Opp. Axis Bank ATM, Butchirajupalem, Visakhapatnam-530027.
5. Bank of India, Rep. Its Branch Manger, D.No. 30-77-10, Near Gandhi Statue, Opp; Ramalayam, Vadlapudi Mainroad, Kurmannapalem, Visakhapatnam-530046.
6. ICICI Credit Card, Rep. its Branch Manager, ICICI Bank Towers, Near Chakli Circle, Old Padra Road, Vadodara- 390007,
7 State Bank of India, Rep. Its Branch Manager, Unit DLF Infinity Towers, Tower-C, 12th Floor, Block-2 Building, DLF Cyber City, Gurgon, Haryana, India-122002.
8. RBL, Credit Card Ceter, Credit Card Operating Cards, Unit No. TF 306 to 311, 3d floor, JMD Megapolics, Sector-48, Sohna Road, Gurgaon-122018.
9. YES Bank, Rep.Its Branch Manager, Yes Bank Towers, IFC-2, 15th floor, Senapathi Bhopal Marg, Elephants Towers, (W) Mumbai-400013, India.

GENERAL NOTICE

The Public are hereby inform that the above petitioners filed a above I.P. 27/2024 on the file of the Honourable IInd Additional Senior Civil Judge at Visakhapatnam to declare them as an insolvent and the matter stands posted to **08-08-2024** for hearing so public are hereby informed that any objection can be raised in the above case before the Honourable Court on **08-08-2024** either in person or through an Adovocate at **10:30 A.M.**

(By Order of the Honourable Court)
D.DANTESWARA RAO Advocate
GOPALAPATNAM MAINROAD.
VISAKHAPATNAM-27
CELL: 9440826282 9985748132

అనుమతులకు మించి తవ్వకాలు!

- అడ్డగోలుగా పొర్లుపాలెంలో అక్రమ మైనింగ్
- సర్వేలో గుర్తించినా చర్యల్లో తాత్సారం
- అధికారుల అలసత్వంపై విమర్శల వెల్లువ

ప్రజాశక్తి- పెందుర్తి : అక్రమ మైనింగ్‌పై ప్రభుత్వాలు, అధికారుల మాటలు, చేతలకు ఎక్కడా పొంతన లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతూ, అధికారుల సర్వేలో గుర్తించినా, తక్షణ చర్యలు చేపట్టకుండా షోకాజ్‌నోటీసుల పేరుతో తాత్సారం చేయడం వెనుక మాజీ ఎమ్మెల్యే, కార్పొరేటర్ స్థాయి నేతలతోపాటు విలేకర్ల ఒత్తిళ్ల, ప్రమేయం ఉందనే ఆరోపణలున్నాయి.

జివిఎంసి 95వ వార్డు, పొర్లుపాలెం సర్వేనెంబర్ 75లో ఉన్న క్వారీని అప్పట్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భయపెట్టి, కేసులు బనాయించి తమకు అనుకూలమైన వారి పేరిట సొంతం చేసుకున్నారు. ఈ మేరకు విశ్వేశ్వరరావు అనే వ్యక్తి పేరిట క్వారీకి అనుమతులున్నా, స్థానిక కార్పొరేటర్ అనుచరులే నిర్వహిస్తున్నారనేది ఇక్కడ బహిరంగ సత్యం.

అక్రమ ఆరోపణల ఫిర్యాదుపై సర్వేచేస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

2023, ఫిబ్రవరిలో 14,553 క్యూబిక్ మీటర్ల మైనింగ్‌కు అనుమతులు తీసుకుని, ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరిపారు. దీనిపై అధికారుల దృష్టికి ఫిర్యాదులు వెళ్లడంతో గత నెల 2,3,4 తేదీల్లో సర్వే చేయగా, 3.31 హెకార్ల విస్తీర్ణంలో 46,225 క్యూబిక్ మీటర్లు తవ్వకాలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. అనుమతులు తీసుకున్న దానికంటే రెండున్నర రెట్లు అంటే 34,024 క్యూబిక్ మీటర్లు అదనంగా తవ్వకాలు జరిగాయని నిర్ధారించారు.

అధికారుల అంచనా ప్రకారం సుమారు రూ.కోటికి పైబడి జరిమానా కట్టాలి. అయితే మాజీ ఎమ్మెలే, ఒక విలేకరి, కార్పొరేటర్ మద్దతు ఉండడంతో ఇప్పటివరకు ఎటువంటి చర్యల్లేవు. ఇక్కడ జరిగిన మైనింగ్ అక్రమాలపె స్థానికులు ఫిర్యాదు చేస్తే, స్థానిక విఆర్ఒ స్పందించి, రెండు లారీలను పట్టుకుంటే, దానికి కేసు పెట్టకుండా అప్పటి ఎమ్మెల్యే ఒత్తిడితోనే వదిలేశారనే ఆరోపణలున్నాయి. అయితే ఇప్పుడు ప్రభుత్వం మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అక్రమ మైనింగ్‌పై అధికారులను స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు గట్టిగానే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పొర్లపాలెం అక్రమ మైనింగ్‌పైనా చర్యలుంటాయని స్థానికులు భావిస్తున్నారు. ఇదే సమయంలో అక్రమ మైనింగ్ వ్యవహారాలపై అధినేత దృష్టికి తీసుకెళతామని జనసేన శ్రేణులు కూడా సన్నద్ధమౌతుండడంతో కచ్చితంగా దీనిపై కదలిక, చర్యలు ఉంటాయనే అభిప్రాయం వ్యక్తమౌతోంది.

దీనిపై జిల్లా మైనింగ్, భూగర్భశాఖాధిఆకిర డివిఎస్ఎన్ఎస్.రాజు వివరణ కోరగా, తమ సిబ్బంది వెళ్లి సర్వే చేశారని, ఇచ్చిన అనుమతులు కంటే అధికంగా తవ్వకాలు జరిపినట్లు నిర్ధారించడంతో షోకాజ్ నోటీసులిచ్చామన్నారు. ఈనెల 12లోగా సమాధానం ఇవ్వకపోతే, నిబంధనల మేరకు చర్యలు ఉంటాయన్నారు.

నేరాలు ఘోరాలు

త్రుటిలో తప్పిన ప్రమాదం

- టూరిస్ట్ బస్ తాకడంతో కూలిన విద్యుత్ స్థంభం

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం పాత బస్‌స్టాండ్ ప్రాంతంలో మధ్యప్రదేశ్‌కు చెందిన డబల్ డెక్కర్ టూరిస్ట్ బస్సు ప్రయాణిస్తున్న సమయంలో ప్రధాన రహదారిపై తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లను బలంగా తాకడంతో ఆ ప్రాంతంలో ఉన్న విద్యుత్ స్థంభం ఒక్కసారిగాకుప్పకూలింది. స్తంభానికి ఉన్న విద్యుత్ వైర్లు నేలపడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది.

ఎన్ఎడి ఫ్లైఓవర్‌పై వ్యాన్ బోల్తా

ప్రజాశక్తి -గోపాలపట్నం : గురుద్వార్ దగ్గర నుంచి బెంగళూరుకు లేమినేషన్ సీట్లు లోడుతో వెళ్తున్న వ్యాన్ ఎన్ఎడి వంతెనపై గాజువాక వైపునకు వెళ్లే టర్నింగ్‌లో వ్యాన్‌లో ఉన్న లోడ్ ఒకవైపుకు జారిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. సమాచారం అందుకున్న కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు ఎస్ఐ బాలరాజు ఘటనా స్థలానికి చేరుకొని, వ్యాన్ లో ఉన్న లామినేషన్ సీట్లను వేరే లారీల్లోకి ఎక్కించి క్రేన్ సహాయంతో వ్యానును తొలగించే సహాయక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేశారు. డ్రైవర్ ఓసూరి కొండలరావుకు ఎటువంటి గాయాలు కాకపోవడం, ప్రమాదసమయంలో అక్కడ ఎటువంటి వాహనాలు లేకపోవడం అంతా ఊపిరి పీల్చుకున్నారు

పండ్ల దుకాణంలోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 97వ వార్డు సుజాతనగర్ కూడలి వద్ద కారు బ్రేకులు ఫెయిలై పండ్ల దుకాణంలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. సుజాతనగర్ నుండి వేపగుంట వైపు వస్తున్న కారు ఫుట్‌పాత్ వ్యాపారస్తులు సామాన్లపై నుండి దూసుకు వెళ్లడంతో సామాన్లు అన్నీ నుజ్జునుజ్జయ్యాయి. దగ్గరలో ఉన్న హోటల్ యాజమాని వర్కర్స్ భయాందోళన గురై పరుగులు తీశారు. ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ సిబ్బంది అక్కడికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు

మందు బాబులకు జరిమానా

ప్రజాశక్తి -ఆనందపురం : మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 21 మందికి జరిమానా విధిస్తూ భీమిలి మెట్రోపాలిటన్ జడ్జి తీర్పు ఇచ్చినట్లు ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు. ఇటీవల అనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి పట్టుబడిన 21 మందిపై కేసు నమోదు చేసి భీమిలి కోర్టుకు తరలించగా భీమిలి 15 అదనపు మెజిస్ట్రేట్ డి. సౌజన్య ఒక్కక్కరికి రూ.పదివేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ పాపారావు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు.

భీమునిపట్నం: మద్యం తాగి వాహనాలు నడిపిన 29 మందికి, ఒక్కొక్కరికి రూ 10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ స్థానిక 15వ మెట్రో పాలిటిన్ మెజిస్ట్రేట్ డి సౌజన్య శనివారం తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్సై చిరంజీవి తెలిపారు

4.5 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-రోలుగుంట : మండలంలోని చట్టర్జీపురం శివారులో రెండు బైక్‌లపై తరలిస్తున్న 4.5 కేజీల గంజాయిని పట్టుకున్నామని రోలుగుంట ఎస్సై సురేష్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తుండగా ఈ గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయితో ప్రమేయం ఉన్న ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

నేరాలపై అప్రమత్తత అవసరం

మాట్లాడుతున్న డిసిపి వెంకటరత్నం

ప్రజాశక్తి -పద్మనాభం : పెరుగుతున్న నేరాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విశాఖపట్నం క్రైమ్ డిసిపి వెంకటరత్నం అన్నారు. శనిఆరం మండలంలోని మద్ది కల్యాణ మండపంలో. స్థానిక సిఐ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం సమావేశంలో మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న చోరీలను నియంత్రించడానికి వీలైతే ప్రతిఇంటా సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంతో ఇతర రాష్ట్రాల నుంచి కొంతమంది వ్యక్తులు గ్రామాల్లోకి చొరబడి దొంగతనాలు చేస్తున్నారని, కొన్నాళ్ల క్రితం అయినాడ పంచాయతీ సత్యనారాయణ పురం గ్రామంలో చోటుచేసుకున్న ఘటన ఇందుకు నిదర్శనమన్నారు. యువత, విద్యార్థులు గంజాయి, మాదక ద్రవ్యాల మత్తుకు అలవాటుపడి, వాటికి బానిసలుగా మారుతున్నారని, తల్లిదండ్రులు పాఠశాలలకు పంపే తమ పిల్లల ప్రవర్తన, వారి నడవడికపై ఒక కన్నేసి ఉంచాలని సూచించారు. చిట్టీలు మోసాలు, ఎటిఎం, ఆన్‌లైన్ నగదు మోసాలపై అవగాహన పెంచుకుని తగు జాగ్రత్తలతో మెలగాలని సూచించారు. ఇప్పటివరకు రూ.190కోట్ల నగదు, ఇతర విలువైన వస్తువులు చోరీకి గురైనట్లు కేసులు నమోదయ్యాయని, వాటిలో రూ.40కోట్ల వరకు ఆస్తులను రికవరీ చేశామన్నారు. స్థానిక నేతలు కాళ్ల నగేష్‌కుమార్. బిఎ.నాయుడు క్రైమ్ సీఐ రాంబాబు పాల్గొన్నారు.

రోడ్డుకిరువైపులా ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి- సీతమ్మధార : తాటిచెట్లపాలెం వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న కార్లు, భారీ వాహనాలతోపాటు భవన నిర్మాణ సామగ్రిని నాలుగో పట్టణ ట్రాఫిక్ సిఐ అమ్మి నాయుడు ఆధ్వర్యంలో శనివారం తొలగించారు. ఈ సందర్భంగా సిఐ అమ్మినాయుడు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా కార్లు, హెవీ వెహికల్స్ పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తి, పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న వాహనాలను, భవన నిర్మాణ సామాగ్రి తొలగించామన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా రోడ్డుపై పార్కింగ్‌లు, వస్తుసామగ్రి వేయరాదని సూచించారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన దేవాదాయ కమిషనర్

ప్రజాశక్తి- సింహాచలం :కేంద్ర ప్రభుత్వ ప్రసాదం పథకంలో భాగంగా సింహాచలం దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం పరిశీలించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి సింగాల శ్రీనివాసమూర్తి, ఇఇలు శ్రీనివాస్ రాజు, రాంబాబుల తో కలిసికొండ దిగువ పుష్కరిణీ సత్రం, కళ్యాణ మండపం, ఘాట్ రోడ్డులో వై జంక్షన్, క్యూ కాంప్లెక్స్, యాంపీ థియేటర్ అన్నదానం కోల్డ్ స్టోరేజ్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. దేవస్థానం, పర్యాటక శాఖ ఇంజినీర్లు పనులు జరుగుతున్న తీరును కమిషనర్‌కు వివరించారు. నాణ్యత లో ఎక్కడా రాజీపడొద్దని, త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పుష్కరిణి సత్రంలో నిర్మిస్తున్న పనులను పరిశీలించి ఇక్కడ కమర్షియల్‌గా దేవాలయానికి ఆదాయం వచ్చే విధంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు అనంతరం సింహగిరిపైన ఆనంద నిలయంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసి ప్రణాళికలను చూపించారు. రూ.54 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివద్ధి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ ఎస్.సత్యనారాయణ సతీసమేతంగా సింహాచలేశని దర్శనం చేసుకున్నారు. స్వామి దర్శనం అనంతరము వేద పండితుల ఆశీర్వచనం, స్వామి శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

నేర ప్రవృత్తితో మానవాళి మనుగడకు ముప్పు

ప్రజాశక్తి- సీతమ్మధార :సమాజంలో నేరప్రవృత్తి, నేర సంస్కృతి నానాటికి పెరిగిపోతోందని, ఇది మానవ మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతోందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారంఉదయం డాక్టర్ ఎల్‌బి.కాలేజీ ఆవరణలోని గాంధీ సెంటర్ హాలులో ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యాన 'తుపాకీ సంస్కృతి ' అంశంపై సంస్థ చైర్మన్ నరవ ప్రకాశరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు . ముందుగా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు సర్వమత. ప్రార్థనలు చేశారు. అనంతరం వక్తలుగా ఆచార్య బాలమోహన్‌దాస్, ఆచార్య రవి, ఆచార్య పద్దయ్య, డాక్టర్ కెవిఎస్ఎం.మూర్తి మాట్లాడుతూ, ప్రపంచానికే పెద్దన్నగా చెప్పుకునే అమెరికాలో తుపాకి విషసంస్కృతి పెచ్చరిల్లిపోతోందన్నారు. ఇటీవల మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై కాల్పులను ఖండించారు. అక్కడ తుపాకి తూటాలకు అనేకమంది బలైపోయారన్నారు. దీన్ని నియంత్రించాలంటే ముందుగా వ్యవస్థలోనూ, మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలని, దానికి అనుగుణంగానే విద్యావ్యవస్థను సంస్కరించా లన్నారు. బాలల రక్షణకు ప్రపంచ దేశాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, దానికి ఐక్యరాజ్య సమితి ముఖ్యభూమిక పోషించాలన్నారు. అనంతరం ప్రపంచ శాంతిని కోరుతూ శాంతి ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో బ్రహ్మ కుమారి రమ, మహమ్మద్ మున్నార్భి, చిన్నారావు, హుస్సేన్, చాట్ల బాబూరావు రెడ్డి, జోగారావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి

ప్రజాశక్తి -మధురవాడ : అడ్డగోలు పార్కింగ్‌తో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా రైతు బజారుకు వచ్చే వాహనదారులు సహకరించాలని పిఎం పాలెం ట్రాఫిక్ సీఐ కాంతారావు కోరారు. నిత్యం రైతు బజారు వద్ద వినియెగదారులతో పాటు వాహనదారులు దీని వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని నివారణకు రైతుబజారుకు వచ్చేవాళ్లంతా తమ వాహనాలను గణేష్ నగర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగు చేయాలని, ఈ మేరకు జివిఎంసి అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ సిఐ పర్యవేక్షణలో పార్కింగ్ స్థలం శుభ్రం చేసి బోర్డులు ఏర్పాటు చేశారు.

వాహన పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్న సిఐ కాంతారావు

మారుతి సర్కిల్ వద్ద ట్రాఫిక్‌కు ఇక్కట్లు

ప్రజాశక్తి -ములగాడ: ఒకవైపు కాన్వెంట్ జంక్షన్ నుంచి, మరోవైపు షీలానగర్ నుంచి వచ్చే వాహనాలతో మారుతి జంక్షన్ వద్ద ట్రాఫిక్ అంతరాయం జరిగింది, సుమారు అరగంట పాటు ఇరువైపులా ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయి ఉన్నాయి, డాక్‌యార్డు సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెన మీదుగా వాహన రాకపోకలను నిలుపుదల చేయడంతో ఇబ్బందులు నెలకొంటున్నాయి. విషయం తెలుసుకున్న మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలం వద్దకు వెళ్లి ట్రాఫిక్ క్లియర్ చేశారు. తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడం వల్ల ఇదే మార్గంలో నగరంలోని వివిధ ఆసుపత్రులకు అత్యవసర పరిస్థితుల్లో వెళ్లే రోగులు ఇబ్బందులు పడడంతోపాటు ఉద్యోగులు, విద్యార్థులు సకాలానికి కార్యాలయాలకు, పాఠశాలలకు చేరుకోలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేటు పాఠశాలల సమస్యలపై వినతి

ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న అప్సా ప్రతినిధులు

ప్రజాశక్తి -గాజువాక : రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సంఘం సభ్యుల ముఖ్యమంత్రి చంద్రబాబును విజయవాడలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10వేల చిన్న పాఠశాలల సమస్యలను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలల రెన్యువల్ విషయంలో రిజిస్టర్డ్ లీజ్ డీడ్‌కు బదులుగా అగ్రిమెంట్ కాపీని అంగీకరించాలని, విద్యుత్ కనెక్షన్లను కేటగిరి 2 నుండి 7కి మార్చి బిల్లులు భారం తగ్గించాలని, అగ్నిమాపక శాఖ ఎన్‌ఓసి విషయంలో ప్రస్తుతమున్న నిబంధనలను సడలించి, భవనం ఎత్తు 15 మీటర్ల వరకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా ఐఐటీల్లో సీట్లు, ప్రతిభా అవార్డులు ఇప్పించాలని కోరారు. దీనిపై సిఎం చంద్రబాబు స్పందించి, పరిశీలించి, అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రిని కలిసి వారిలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతోపాటు అప్సా ప్రతినిధులు వి.సుందరం, ఎం.జనార్దన్, సుబ్రహ్మణ్యం రాజు, టి.సింహాచలం, పి. భాస్కరరావు, కె.వి.అప్పలనాయుడు, గణపతిరావు ఉన్నారు.

సుప్రీం తీర్పుపై హర్షం

ప్రజాశక్తి -ములగాడ : ఎస్‌సి వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నామనిదళిత హక్కుల పోరాట సమితి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల రాంబాబు అన్నారు. శనివారం జివిఎంసి 63వ వార్డు కాకర్ల గ్రామం భగత్‌సింగ్ జంక్షన్ వద్ద మాట్లాడుతూ పదేళ్లుగా ఎస్‌సి రిజర్వేషన్ ఊసెత్తని రాజకీయపార్టీలు, ప్రభుత్వాలు ఇపుడు అకస్మాత్తుగా దీనికి సిద్ధం కావడం శోచనీయమన్నారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపు, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు, ఇతర సమస్యలనూ పరిష్కరించాలని కోరార. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సదస్సు ఈనెల 13వ తేదీన విజయవాడలో ప్రెస్ క్లబ్‌లో జరుగుతుందని, పోరాట సమితి నేతలు, దళిత నేతలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు టి.కామేశ్వరరావు, వై కనకరాజు, రంగాల అప్పారావు, శ్రీనివాసు వెంకట్ పాల్గొన్నారు

పశు గర్భకోశ వ్యాధులకు చికిత్స

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న వెటర్నరీ అధికారులు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని బి.పికల్లాలు, వేములవలస, ఆనందపురం గ్రామాలలో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గర్భ కోశ వ్యాధుల ఉచిత చికిత్స శిబిరం నిర్వహించారు. 85 పశువులకు ఉచితంగా వైద్యం, మందులు సరఫరా చేసి 30 లేగదూడలకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ 75శాతం రాయితీతో పాడిరైతులకు పశుగ్రాస విత్తనాలు, మినరల్ మిక్చర్ అందజేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇఒ డిఎల్‌డిఎ ఎడి ఎ.రామ్మోహనరావు మాట్లాడుతూ పాడి పశువులకు ఆడదూడలు పుట్టేందుకు అవసరమైన కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. చిన్నగదిలి వెటర్నరీ ఎడి సజ్జ శ్రీనివాసరావు మాట్లాడుతూ 90శాతం రాయితీతో మిని గోకులం షెడ్లు వచ్చాయని, వాటిని నిర్మించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఆనందపురం పశువైద్యాధికారి డాక్టర్ పి.అనిల్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

డాక్‌యార్డు గేటు వద్ద ఆందోళన చేస్తున్న ఎన్‌సియూనియన్

ప్రజాశక్తి- ములగాడ :దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ రంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు డాక్‌యార్డు వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ, 8వ వేతన సంఘం వెంటనే నియమించాలని, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్దరించాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలతో పాటు ఈస్టర్న్ నేవల్ కమాండ్ పరిధిలో ఉన్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, రక్షణ, రైల్వే, పబ్లిక్ రంగ సంస్థలలో కార్పొరేటీకరణ, ప్రయివేటీ కరణ నిలుపుదల చేయాలని, లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, 18 నెలల డిఎ బకాయిలుచెల్లించాలని, కారుణ్య నియామకాలపై 5 శాతం పరిమితిని ఎత్తివేసి అందరికీ అవకాశం కల్పించాలని, సంప్రదింపుల కమిటీ సమావేశాలు రెగ్యులర్‌గా జరపాలని, రద్దుచేసిన యూని యన్ల గుర్తింపు పునరుద్ధరణ చేయాలని కోరారు. దీనిపై వారం రోజుల పాటు చేస్తున్న ఆందోళనలో భాగంగా ఎన్‌సిఇ యూనియన్ గేట్ల వద్ద నిరసన చేపట్టారు.

ఎపికి జాతీయ స్థాయి జీవనదాన్ అవార్డు

అవార్డ్ స్వీకరిస్తున్న రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు

ప్రజాశక్తి - ఆరిలోవ : జీవన్‌దాన్ పథకంపై అవగాహన, అవయవ దానాన్ని ప్రోత్సహిస్తూ ఎపి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు,సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. తొలిసారిగా ఎపికి జీవన్‌దాన్ అవార్డును ప్రకటించి, అందజేసింది. జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఢిల్లీలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమంలో ఎపి ప్రభుత్వానికి జీవన్‌దాన్ అవార్డును బహూకరించింది. ఈ అవార్డును జీవనదాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు స్వీకరించారు. ఈ అవార్డును కేంద్ర, ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్, నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వినోద్ కె. పాల్, ఆరోగ్యశాఖ సెక్రటరీ ఎస్.హెచ్. అపూర్వ చంద్ర, డాక్టర్ అతుల్ గోయల్ నుంచి ఈ అవార్డును డాక్టర్ కె. రాంబాబు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ జీవన్‌దాన్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ ఇదే స్పూర్తితో విద్యార్థి దశ నుంచి ప్రత్యేకంగా అవయవదానంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశాలను పాటిస్తూ ఈ పథకాన్ని మరింత పక్కగా అమలు చేస్తామన్నారు.

ఎన్నికల కోడ్ పగడ్బందీగా అమలుపరచాలి

డిపిఒ శ్రీనివాసరావు

సమావేశంలో మాట్లాడుతున్న డిపిఒ శ్రీనివాసరావు

ప్రజాశక్తి -ఆనందపురం : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు పరచాలని డిపిఒ, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా రూరల్ అధికారి శ్రీనివాసరావు సూచించారు. శనివారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో విఆర్‌ఒలు, గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు ఈ సందరభంగా మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పటిష్ట అమలులో భాగంగా గ్రామాలలో రాజకీయపార్టీ ఫ్లెక్సీలు బ్యానర్లు ఉంచరాదన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారిగా ఇఒపిఆర్‌డి కె.రామారావును నియమించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నీలం అప్పలనాయుడు, ఇఒపిఆర్‌డి రామారావు పాల్గొన్నారు అనంతరం గ్రామ కార్యదర్శులతో గ్రామాలలో మౌలిక వసతులు, పారిశుధ్య పరిస్థితులపై చర్చించారు. ప్రస్తుత వర్షాకాలంలో పారిశుధ్య క్షీణించకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూళ్లను ముమ్మరం చేసి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించారు

ఎఐటియుసి జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వచ్చేనెల 1, 2, 3 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ఎఐటియుసి జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేశారు. అల్లిపురంలోని సిపిఐ కార్యాలయంలో ఎఐటియుసి జాతీయ సమితి సమావేశాలు నిర్వహణ ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుతరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, విశాఖ ఉక్కునగరంలోని గురజాడ కళాక్షేత్రంలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని, సమావేశం చివరి రోజున నగరంలో వేలాదిమందితో కార్మిక ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ జరుపుతామని తెలిపారు. ఈ సమావేశంలో అనకాపల్లి, విశాఖ జిల్లాల సిపిఐ కార్యదర్శులు బి. వెంకటరమణ, ఎం.పైడిరాజు, నేతలు ఎం.మన్మధరావు, బి.వెంకటరావు, ఎస్‌కె.రెహమాన్, కె.రామకృష్ణ, బిసిహెచ్ మసేన్ తదితరులు పాల్గొన్నారు.

ములగాడ : వచ్చేనెల 1,2,3 తేదీల్లో విశాఖలోని ఉక్కునగరం గురజాడ కళాక్షేత్రంలో నిర్వహించే ఎఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర నాయకులు కాంగ్రేగుల సత్యాంజనేయ, బూసి వెంకటరావు పిలుపునిచ్చారు. శనివారం షిప్‌యార్డ్ వాల్‌చంద్ విగ్రహం వద్ద దీనికి సంబంధించి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎఐటియుసి, అనుబంధ సంస్థల నాయకులు, కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో షిప్‌యార్డ్‌యూనియన్ నాయకులు మధుసూదనరావు, శ్రీనివాస, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు, నూనెల సూరిబాబు పాల్గొన్నారు.

వరద బాధితులకు 'అమృత్' సాయం

ప్రజాశక్తి - ఆరిలోవ : కేరళ వయనాడ్ వరద బాధితులకు తమ వంతు సాయం అందించడానికి ఆనందమార్గ యూనివర్సిటీ రిలీఫ్ టీం, విశాఖ యూనిట్ (అమృత్) శనివారం ఉదయం బయలుదేరింది. కేరళ వరద బాధితులకు అమృత్ టీం 500 తువాళ్లు,500 దుప్పట్లు, దుస్తులు, అత్యవసర సామగ్రిని అందించడానికి, అక్కడ ఇతర సహాయ చర్యలను చేపట్టడానికి ఆచార్య ఇష్ట ప్రేమానంద అవధూత ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం బయలుదేరింది. కాగా ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు సహాయం అందించడంలో ముందుండే అమృత సంస్థ, వివిధ జిల్లాల కలెక్టర్లు, అధికారుల నుండి ప్రశంసా పత్రాలు పొందింది.

ఆస్తి పన్ను వసూళ్లు ముమ్మరం చేయండి

మాట్లాడుతున్న జెడ్‌సి సన్యాసినాయుడు

ప్రజాశక్తి-గాజువాక. : జివిఎంసి పరిధిలో ఆస్తి పన్నులను క్రమం తప్పకుండా వసూలు చేయాలని గాజువాక జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు కోరారు. శనివారం గాజువాక జోనల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్, రెవిన్యూ ఆర్ఒ, సిహెచ్ రామనారాయణ అధ్యక్షతన సచివాలయం అడ్మిన్‌లతో నిర్వహించిన సమావేశంలో జోనల్ కమిషనర్ మాట్లాడుతూ అన్ని సచివాలయాల పరిధిలో ఇంటింటి సర్వే చేసి, ఆస్తి పన్నులు వసూలు చేసి జివిఎంసి ఆదాయం పెంచాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రెడ్డి మోహన్, సుభాన్, శివ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

ప్రజాశక్తి- పెందుర్తి : జివిఎంసి 95వ వార్డు పరిధి చీమలాపల్లి సర్వేనెంబరు 24/1లోని ప్రభుత్వ స్థలంలో శనివారం రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దీనిపై తహశీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలోని చెట్లను కొంతమంది నరికి, రహదారి ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నారని అందిన సమాచారం మేరకు ఇక్కడ స్థలాన్ని పరిశీలించామన్నారు. ఇక్కడకు కొంత దూరంలో వేరొక వ్యక్తికి సంబంధించి నివాసముండగా, అతనికి కోర్టు ఆధారాలతో డాక్యుమెంట్లు ఉన్నాయని చెబుతున్నాడన్నారు. వాటిని పరిశీలించాక నిర్ధారణకు వచ్చి, అతనికే చెందితే వదిలేస్తామన్నారు. ప్రభుత్వ భూములను ఎవరు దురాక్రమణకు పాల్పడినా చట్టపరమైన చర్యలుతప్పవని హెచ్చరించారు. సచివాలయ విఆర్‌ఒ సముద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి- సీతమ్మధార : అపార్ట్‌మెంట్ నివాసితులు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని నాలుగో పట్టణ లా అండ్ ఆర్డర్ ఎస్ఐ వెంకటరావు సూచించారు శనివారం అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్ కాలనీ వాసులతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సిసి కెమెరాలు ఏర్పాటుతో చోరీలు సమయంలో దొంగలను గుర్తించి పట్టుకోవడానికి ఉపయుక్తమౌతుందన్నారు. నేర నియంత్రణకు సహకరించడంతోపాటు కొన్ని సందర్భాల్లో సిసి టిపి ఫుటేజీ ఆధారంగా వాస్తవ వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు..

వయనాడ్ వరద బాధితులకు అండగా నిలుద్దాం

సిపిఎం ఆధ్వర్యాన విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

కేరళలో వరదల కారణంగా నిరాశ్రయులైన వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని, విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్. శంకరరావులు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో శనివారం అనకాపల్లి పట్టణంలో ఆర్టీసి కాంప్లెక్స్ ప్రాంతంలో వ్యాపారులు, ప్రజల నుంచి వయనాడ్ బాధితులకు విరాళాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం వయినాడ్‌లో జరిగిన విపత్తు కారణంగా 300 కుటుంబాలు మరణించారని,. వందలమంది క్షతగాత్రులయ్యారని పేర్కొన్నారు. జాతీయ పరిశోధన సంస్థకు కూడా అందని విధంగా నష్టం జరిగిందన్నారు. కేంద్రం ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపించినప్పటికి దానిని రాజకీయం చేయడం దుర్మార్గమన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేరళలో అధికారంలో ఉన్న వామపక్ష ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని విధాల ప్రజలను, వరద బాధితులను, కుటుంబాలను ఆదుకునేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వయనాడ్ బాధితులకు సహకారాన్ని అందించాలని కోరారు. సిపిఎం దేశ వ్యాప్తంగా వయనాడ్ బాధితులకు అండగా నిలిచేందుకు విరాళాలు సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, మండల నాయకులు పెంటకోట శ్రీనివాసరావు, కాళ్ల తెల్లయ్యబాబు, బి.ఉమామహేశ్వరావు, కె.ఈశ్వరావు, పి.చలపతి, కె.సుభాషిణి, బి.నూకఅప్పారావు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రమాదంలో బ్రెయిన్ డెడ్

అవయవదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి- పరవాడ

మండలంలోని నాయుడుపాలెం పంచాయితీ రాజానపాలెం గ్రామంలో మండల మహేష్ (32) అనే యువకుడు రెండు రోజుల క్రితం ప్రమాదశవత్తు చెట్టు మీద నుండి జారీ పడి తీవ్రంగా గాయపడ్డాడు. విశాఖ షీలా నగర్ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చేర్పించగా, బ్రెయిన్ డెడ్ అయిందని డాక్టర్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో వైద్యుల సలహాతో మహేష్ అవయవ దానం చేయడానికి ఆయన కుటుంభ సభ్యులు, గ్రామ పెద్దలు అంగీకారం తెలిపారు. ఆదివారం ఉదయం అవయవ దానం చేయనున్నారు. మహేష్ మన మధ్య లేకపోయిన తను కొన్ని కుటుంబాల్లో వెలుగు నింపుతూ జీవిస్తూ ఉంటాడు. ఆదివారం ఉదయం అవయవ దానం చేసి, మధ్యాహ్నం 12 గంటలకు మహేష్ అంత్యక్రియలు రాజానపాలెం గ్రామంలో జరుగుతాయనిపరవాడ సిఐ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పంచనామా నిర్వహిస్తున్నట్లు సిఐ బాల సూర్యారావు తెలిపారు.

మేలు జాతి పశుసంపదలో ఏపి ప్రథమ స్థానం

ప్రజాశక్తి -అనకాపల్లి

ఒంగోలు జాతి పశువులు, నెల్లూరు జాతి గొర్రెలు పశు సంపదలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందంజలో ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బెహరా ప్రసాద్‌రావు అన్నారు. స్థానిక జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో శనివారం 21వ పశుగణనపై డివిజనల్ స్థాయి శిక్షణ కార్యక్రమం డాక్టర్ ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల 34 వేల కుటుంబాలు పశు సంపదపై ఆధారపడి గాంధీజీ కలలను నిజం చేస్తున్నాయన్నారు. పాడేరు ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ నరసింహులు కీలకోపన్యాసం చేస్తూ కచ్చితమైన వివరాల సేకరణ, అధునాతన సాఫ్ట్వేర్ వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా నోడల్ అధికారి ఏ సి హెచ్ గణేష్ ఎన్యూమరేటర్లకు 21వ పశు గణనపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మాడుగుల, చీడికాడ, రావికమతం, రోలుగుంట, నర్సీపట్నం, గొలుగొండ, కోటవురట్ల, మాకవరం మండలాల ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

డివిఎన్‌లో స్నేహితుల దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా దాడి వీరునాయుడు కళాశాలలో శనివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్నేహితుల విలువను చాటి చెప్పే విధంగా కార్యక్రమాలు నిర్వహించారు. తమ స్నేహితులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్లను కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కేకును కట్ చేసి స్నేహితులందరికీ పంచి తమ ఆనందాన్ని ఒకరితో ఒకరు పంచుకున్నారు. కార్యక్రమం విద్యార్థుల ఆటపాటలతో హోరెత్తింది.

సానుకూల వర్షాలతో సకాలంలో వరి నాట్లు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఈ ఏడాది జూన్ జూలై మాసాల్లో కురిసిన సానుకూల వర్షాలతో జిల్లా రైతాంగం సకాలంలో వరి నాట్లు వేసుకోవాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ సిహెచ్ ముకుందరావు తెలిపారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో శనివారం శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు అభ్యుదయ రైతులతో శిక్షణ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో 17 మండలాల్లో అధిక వర్షపాతం నమోదయిందన్నారు. వరి సాధారణ విస్తీర్ణం 53,121 హెక్టార్లకు గాను ఇంతవరకు 3733 హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు, ఆర్ఏఆర్ఎస్ ఇంజనీరింగ్ విభాగం డాక్టర్ పి వి కె జగన్నాధ రావు, శాస్త్రవేత్తలు రమణమూర్తి, ఆదిలక్ష్మి, సరిత, ఉమామహేశ్వరావు, రామలక్ష్మి, వివిధ సబ్ డివిజన్ల ఏ డి ఏ లు, కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

డైట్‌లో వ్యక్తిత్వ వికాసంపై సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి

దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో శనివారం వ్యక్తిత్వ వికాస సదస్సు నిర్వహించింది. శిక్షకుడు క్రియేటర్ కృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కెరీర్‌లో వ్యక్తిత్వ వికాసం ప్రాముఖ్యతను వివరించారు. లక్షణాలు, ప్రవర్తనలు, వైఖరులతో సహా వ్యక్తిత్వం ఏమిటో తెలియపరిచారు. విద్యార్థులు వ్యక్తిత్వ లక్షణాలను గుర్తించడం, వత్తి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తారో తెలియజేసారు. కార్యక్రమంలో చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంటరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రాము

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రాము

ప్రజాశక్తి -అనకాపల్లి

రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రాము డిమాండ్ చేశారు. అనకాపల్లి దొడ్డి రామునాయుడు భవనంలో రెండు రోజులపాటు జరుగుతున్న ప్లీనం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. టిడిపి కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000 ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నేడు అమలు చేయకపోవడం దారుణమన్నారు. అనకాపల్లి జిల్లాలో విద్యార్థులకు ఎక్కడ రక్షణ లేదని, కాలేజీలు విడిచిపెట్టే సమయాల్లో అల్లరి ముకలు విద్యార్థులను ఏడిపిస్తూ, విద్యార్థులపై దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులపై ఫీజు దోపిడీ చేస్తున్నా అధికారులు నోరు విప్పకుండా చూస్తూ ఉంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలపై వెంటనే స్పందించాలని, లేకుంటే విద్యార్థులుగా ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లకు సొంతభవనాలు కేటాయించాలని, పెండింగ్ ఉన్న విద్యా దీవెన, వసతిదీవెన, మెస్ ఛార్జిలు విడుదల చేయాలని కోరారు. సంక్షేమ హాస్టల్లో మెస్ ఛార్జీలు పెంచాలని, నక్కపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవనం ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ప్లీనం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గీతాకృష్ణ, రమణ, జిల్లా నాయకులు రమణ, కేశవ, ధనలక్ష్మి, రాజీ, బాలాజీ, శ్రీను, రమేష్, జనార్దన్, జ్ఞానేశ్, వెంకటేష్, రమేష్, జిల్లా నలుమూలల నుంచి ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై విఆర్ఎల ఆందోళనలు

పరవాడలో ఆందోళన చేస్తున్న విఆర్ఏలు

ప్రజాశక్తి - పరవాడ

విఆర్ఎలకు నైట్ డ్యూటీలు తొలగించాలని, అర్హులైన వారిని అటెండర్, రికార్డు అసిస్టెంట్ పోస్టుల్లో నియమించాలని, వేతనాలు పెంచాలని కోరుతూ విఆర్ఎల సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన గ్రామ రెవెన్యూ సహాయకులు శనివారం మండల తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ శాంతి భూషణరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కోశాధికారి ఎం.సంతోష్ కుమార్ మాట్లాడుతూ తహశీల్దారు కార్యాలయంలో వీఆర్ఎలకు డ్యూటీలు వేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో వై.బాబురావు, ఆర్ శంకర్రావు, టి సన్యాసిరావు, రాము, రాజు, రూప, రేవతి తదితరులు పాల్గొన్నారు

యలమంచిలి : గ్రామ రెవెన్యూ సహాయకులు శనివారం తమ సమస్యలపై సంఘం ఆధ్వర్యాన డిటి మురళికి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు చింతకాయల శివాజీ మాట్లాడుతూ అనేక రూపాల్లో ప్రజలకు సేవలందిస్తున్న విఆర్ఎలకు తగిన గుర్తింపు, న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సంఘం, సిఐటియు నాయకులు నరసింహులు, అప్పారావు, వరలక్ష్మి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : తహశీల్దారు కార్యాలయాల్లో అటెండర్ డ్యూటీల నుండి వీఆర్ఏలను తొలగించాలని కోరుతూ శనివారం స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు విఆర్ఏలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలను పరిరక్షించాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా మారుతున్న ప్రభుత్వ కార్యాలయాలను పరిరక్షించాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ చిన్ని కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి పాత కోర్టు బిల్డింగ్, పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ బిల్డింగ్, ఆర్ అండ్ బి బిల్డింగ్‌లను అభివృద్ధి పరచాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను నిరుపయోగంగా వదిలేసి కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని అద్దెల రూపాన దుర్వినియోగం అవుతున్నా పాలకులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. పేదవాడు బతుకుతెరువు కోసం బడ్డీ కొట్టు పెట్టుకుంటే స్థలాన్ని ఆక్రమించాడంటారని, చర్యలకు పూనుకుంటారని, అదే ఆర్థిక బలవంతుడు కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేసిన చూసి చూడనట్లుగా వదిలేస్తారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు చిన్ని యాదవ్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, సూదికొండ మాణిక్యాలరావు, బండి అప్పారావు, సూరిశెట్టి రామచంద్రరావు, బొడ్డు సోమరాజు, బొబ్బిలి గోవిందరాజులు, ముగడా అప్పారావు, బర్నికాన రేవతి, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

117 జిఒను రద్దు చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసి పేద విద్యార్థులకు చదువు దూరం చేసిన జీవో నెంబర్ 117ను రద్దు చేసి మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో స్వేచ్ఛగా చదువుకునే భాగ్యాన్ని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విశ్రాంతి ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి బుద్ద కాశీ విశ్వేశ్వరరావు, అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రెగుల సత్యనారాయణ డిమాండ్‌ను నాగ జగదీష్‌కు అందజేశారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అనాలోచిత పాలన వలన సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు చదువుకు దూరం అయ్యారన్నారు. ప్రైమరీ పాఠశాలలో సమీప ఉన్నత పాఠశాలకు విలీనం చేయడం వలన విద్యా వ్యవస్థకు తూట్లు పడ్డాయని చెప్పారు. ఎటువంటి ఒత్తిడికి ఉపాధ్యాయులను గురి చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి

జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.129 కోట్లు ఉపాధి హామీ వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేసిన వారికి ప్రతి 15 రోజులకు ఒక సారి వేతనాలు చెల్లించాలని, లేకపోతే సంబంధిత అధికారులపై కూలీలు కేసులు పెట్టుకోవచ్చునని తెలిపారు. జిల్లాలో నాలుగు, నుండి ఆరు వారాల వరకు కూలీలకు వేతనాలు చెల్లించలేదని, దీనిపై అధికారులపై కేసులు ఎందుకు నమోదు చేయకూడదని ప్రశ్నించారు. తక్షణమే బిల్లులు చెల్లించక పోతే జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులపై కూలీలు కేసులు పెట్టాలని వెంకన్న పిలుపునిచ్చారు.



బొత్సతో మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, వైసిపి నేతలు

ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్సను కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-పరవాడ : ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల వైయస్సార్‌సిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణని ఎంపిక చేసిన సందర్భంగా విశాఖపట్నంలో శనివారం పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పరవాడ మాజీ సర్పంచ్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలని ఈ సందర్భంగా బొత్స చెప్పినట్లు చుక్క రామునాయుడు తెలిపారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ పరిధి సమ్మంగిపాలెం, జాలారిపేట, దిబ్బపాలెం, ముత్యాలమ్మపాలెం గ్రామాలలో శనివారం పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు ఆధ్వర్యంలో డ్రైనేజీలలో మురుగు నిల్వలను తొలగించి, గ్రామాలలో వీధులను క్లీన్ చేయించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలిగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, వైస్ ప్రెసిడెంట్ సూరాడ పెంటయ్య, నాయకులు సూరాడ ముత్యాలరావు, ఒలిశెట్టి పోల్లమ్మ, ఒలిశెట్టి తాతారావు, సమ్మంగి సోమేశ్వరరావు, ఒలిశెట్టి అప్పలరాజు, కణితి చినసోమేశ్వరరావు, సమ్మంగి, అప్పలరాజు, చింతకాయల దేముడు, సమ్మంగి ముత్యాలు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పబ్లిక్ గ్రీవెన్స్ రద్దు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఉమ్మడి విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈనెల తేదీ 5న జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) రద్దు పరచినట్లు జిల్లా రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు గమనించి సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ ఉంటుందని, ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కొనసాగుతుందని తెలిపారు.

సత్తమ్మతల్లిని దర్శించుకున్న సురేంద్ర

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి దాసరిగెడ్డ రోడ్డులో వెలసిన సత్తమ్మతల్లి అమ్మవారి 33వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బుద్ధ కిషోర్, ఆడారి అప్పారావు, దొడ్డి రాముడు, దాడి శివకృష్ణ, విల్లూరి శ్రీనివాసరావు, జగన్నాథ స్వామి దేవస్థానం ఛైర్మన్ దాడి బుజ్జి,యల్లపు శ్రీనివాసరావు,భీశెట్టి తిరుమల,మద్ది దొర, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-చోడవరం : మండలంలో ఉన్న రౌడీ షీటర్లకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ వివాదాల్లో చిక్కుకొని తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఇటీవల కాలంలో తరచూ గొడవలు, నేరాలు అధికమవుతున్నాయన్నారు. చోడవరం పట్టణంలోనూ, గ్రామాల్లోనూ ఎప్పటికప్పుడు గస్తీలు నిర్వహిస్తూ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేస్తున్నట్లు చెప్పారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని ఆదేశించారు.

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సిఐ శ్రీనివాసరావు

సిహెచ్‌సిని 50 పడకల ఆసుపత్రికి అప్‌గ్రేడ్ చేయాలి

సిపిఎం నాయకులు వెంకన్న, నాయుడు

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి యస్‌వి నాయుడు డిమాండ్ చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు నియోజక వర్గాలకు ముఖ్య కేంద్రంగా ఉన్న చోడవరం సామాజిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. కరెంట్ పోతే ఇన్వేటర్లు సక్రమంగా పనిచేయడం, ఇంత పెద్ద ఆసుపత్రికి జనరేటర్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబులెన్స్ ఉన్నా అది రెండు సంవత్సరాలుగా పని చేయడం లేదని, గతంలో పోస్టుమార్టం సేవలు ఉండేవని, బిల్డింగ్ కూలిపోయిందని ఇక్కడ పోస్టుమార్టం కూడా చేయడం లేదని పేర్కొన్నారు. వెంటనే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని కోరారు. ఎక్స్‌రే టెక్నీషన్ ఉన్న ఎక్స్‌రే మీషన్, ఎముకల వైద్యులు లేరని తెలిపారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన వారిని, డెలివరీ అయిన వారిని ఒకే వార్డులో పెడుతున్నారని, దీంతో ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ ఆసుపత్రిలో సుమారు 60 మంది ఉద్యోగులు దీర్ఘకాలికంగా ఇక్కడే పని చేస్తుండడంతో వారు తీవ్ర నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని, వారిని బదిలీ చేయాలని కోరారు. ఎనిమిది మంది వైద్యులు ఉన్నా ఏ రోజూ పూర్తిగా పేదలకు వైద్యం అందించే పరిస్థితి లేదని తమ పరిశీలనలో తేలిందని చెప్పారు. ఈ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి అభివృద్ధి చేయాలని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, జనరేటర్ ఏర్పాటు చేయాలని, అంబులెన్స్‌ను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై నూతన ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న సిపిఎం నేతలు

యథేచ్ఛగా చెట్లు నరికివేత

ప్రభుత్వ స్థలాల్లోనే వాల్టా చట్టానికి తూట్లు

ప్రజాశక్తి - యలమంచిలి

ప్రభుత్వ స్థలాల్లోని వృక్షాలు యథేచ్ఛగా అక్రమార్కులు నరికేస్తున్నారు. కాపాడాల్సిన ప్రభుత్వ అధికార్లు అలసత్వం వహిస్తున్నారు. ఆ స్థలం మాది కాదంటే మాది కాదని అధికార్ల సమన్వయ లోపంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. శనివారం ఉదయం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలోని పురాతన రావి వృక్షం కోతకు గురైంది. మెయిన్ రోడ్డుకు కూత వేటు దూరంలో అక్రమార్కులు కర్కశంగా ఆ వృక్షాన్ని రంపాలతో కోసి నేలకొరిగించారు. పరిసర ప్రజలు కళ్ళప్పగించి చూడ్డం తప్ప ఏమీ చెయ్యలేకపోయారు. కరెంటు లైనుకు అడ్డొస్తున్న కొమ్మల్ని నరుకుతున్నామని అడిగిన వారికి నమ్మబలికారు. ఆ చెట్టుమాను నేలకొరిగిన తీరు చూసి ప్రజాశక్తి గట్టిగా అక్రమార్కుల్ని ప్రశ్నించింది. విద్యుత్ అధికార్లను ప్రశ్నిస్తే వారు తమ వారు కాదని స్పష్టం చేయడంతో నిజం చెపాలని ప్రజాశక్తి వారిని నిలదీసింది. వారు ముందుగా ఏర్పాటు చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రాణాళికా బద్ధంగా చెట్టును కూల్చారు. చెట్టు కూల్చిన కూలీలను ఇటుకబట్టీ వ్యాపారులు నియమించినట్లు తెలిసింది. విద్యుత్ అధికార్లు బుష్ క్లియరెన్స్ చేపట్టిన సమయంలోనే చెట్టు కూల్చే కార్యక్రమం చేపట్టినట్లు తెలిసింది. ఆర్ అండ్ బి అధికార్లకు విషయం తెలియజేస్తే అది తమ పరిధిలోనిది కాదన్నారు. ఆ ప్రాంగణం ఎన్‌హెచ్ఎఐ పరిధిలోనిదని చెప్పారు. చివరికి రెవెన్యూ అధికార్లకు ఫిర్యాదు చేయగా ఆర్ఐ, వీఆర్వోలు వెళ్లి కలపను స్వాధీనం చేసుకున్నారు. కలప అక్కడ నుండి కదలకుండా చర్యలు చేపట్టారు. వృక్షాలను కళ్లముందే నరికేసున్నా వాల్టా చట్టానికి తూట్లుపడుతుంటే ఆర్ అండ్ బి, విద్యుత్, ఫారెస్టు అధికార్లకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చివరకు రెవెన్యూ అధికార్లు కలుగ జేసుకోవడంతో విచారణ ప్రారంభమైంది. రంపపు కోతకు గురైన ఈ వృక్షం కథ ముగింపు ఎలా జరుగుతుందో చూడాలి.

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద చెట్టును నరుకుతున్న దృశ్యం

ఎస్‌పిని కలిసిన పోలీసు అధికారుల సంఘం నేతలు

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడ్‌హాక్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ ఎం.దీపికను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, సెక్రటరీ ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి నేతృత్వంలో సమావేశమై పోలీస్ సిబ్బంది సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో విధినిర్వహణలో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా సహాయ పడాలని, పోలీస్ పిల్లలకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ ఇవ్వాలని తీర్మానించుకుని, జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనకాపల్లి జిల్లా పోలీస్ సిబ్బందికి చేయబోయే కార్యక్రమాల గురించి ఎస్పీకి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ దీపిక మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం ఎప్పుడు మొదటి ప్రాధాన్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం ట్రెజరర్ హెచ్.సి లలిత, రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యుడు ఏఎస్సై గిరి, సంఘం సభ్యులు ఏఎస్సై మోహన్, ఏఎస్సై మొహిద్దిన్, ఏఎస్సై రమణ, హెచ్.సి మల్లీశ్వరి, హెచ్.సి సత్యనారాయణ, హెచ్.సి అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పితో జిల్లా పోలీసు అధికారుల సంఘం నేతలు

శివాలయం నిర్మాణానికి రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి- సబ్బవరం

మండల కేంద్రంలో శివాలయం నిర్మాణానికి సబ్బవరం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు, సీనియర్ అడ్వకేట్ బలిరెడ్డి అప్పారావు రూ.50,005 విరాళాన్ని శనివారం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి అందరూ విరాళాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో దంగేటి నానిబాబు, దంగేటి ప్రకాశ్, గెడ్డం కృష్ణ, కోరాడ శ్రీను, గెడ్డం రమేష్, చింతల శ్రీను, బండారు శ్రీను, జనసేన నాయకులు కర్రి కనకరాజు, బలిరెడ్డి రామకృష్ణ, టి శేఖర్, జెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు సర్వే

ప్రజాశక్తి- సబ్బవరం : రాష్ట్రంలో లెప్రసీ వ్యాధి గ్రస్తులను గుర్తించి తగిన వైద్య సేవలు అందించడానికి సర్వే చేస్తున్నట్టు లెప్రసీ స్టేట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.దేవసాగర్ తెలిపారు. మండలంలోని సబ్బవరం పిహెచ్‌సిని శుక్రవారం సందర్శించి లెప్రసీ వ్యాధి గ్రస్తులను గుర్తించడానికి చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. లెప్రసీ సర్వే జరిగే గ్రామాలను సందర్శించడంతో పాటు సర్వేలో పాల్గొన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. సబ్బవరంలో గ్రామస్తులతో సంభాషించి లెప్రసీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ కార్యకర్తలు చేసే సర్వేపై సంతృప్తి వ్యక్తం చేశారు. లెప్రసీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. పాత కేసులతో పాటు సస్పెక్టెడ్ కేసుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. సత్యవతి, లెప్రసీ ఎన్జీవో స్టేట్ కోర్డినేటర్ డాక్టర్ ప్రియదర్శిని, అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎంవిఎస్ బాలాజీ, సబ్బవరం పిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎస్ఆర్ చక్రవర్తి, డాక్టర్ బి.ఆశ, సిహెచ్‌వి స్వర్ణలత, ఎంపిహెచ్ఇవో కె. జేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై హర్షం

ప్రజాశక్తి- కశింకోట : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోరు తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం కశింకోట గుఱ్ఱం జాషువ యూత్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టుమూరి మంగరాజు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు అని చెప్పారు. దీని వల్ల విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఉప కులాలకు సమ న్యాయం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కొల్లి చిన్న అప్పారావు, కాకినాడ కనకేశ్వరరావు, చెవ్వేటి అప్పారావు, గోటివాడ రవి కుమార్, కొల్లి రాంజీ, చెవ్వేటి ప్రకాష్, కొల్లి రమణ, ఓరెల అప్పారావు, చెవ్వేటి నర్సింగరావు, కొల్లి సంతోష్, గుఱ్ఱం జాషువా కాలనీ యూత్ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బలిరెడ్డి రామకృష్ణకు ఎమ్మెల్యే అభినందనలు

ప్రజాశక్తి-సబ్బవరం

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గాలి భీమవరం గ్రామానికి చెందిన జనసేన యువనేత బలిరెడ్డి రామకృష్ణ 1009 సభ్యత్వాలు నమోదు చేసి నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో నిలవడంతో ఆయన్ను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అభినందించారు. పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నుండి ఇ-మెయిల్ సమాచారం కూడా రామకృష్ణకు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ కర్రి కనకరాజు, తవ్వావానిపాలెం సర్పంచ్ బోకం స్వామి నాయుడు, జనసేన నేతలు టి.శేఖర్, పల్లి మంగరాజు, జెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణను అభినందిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

కుళాయి నీరు కలుషితం కాకుండా చూడాలి

మున్సిపల్ కమిషనర్ రవిబాబు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం మున్సిపల్ కమీషనర్ రవిబాబు శనివారం మున్సిపాలిటీ పరిధిలోని నీటి సరఫరా, వీధి దీపాల పరిస్థితిపై సచివాలయ అమెనిటీస్ సెక్రటరీలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం కావున కుళాయిల నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలన్నారు. అమెనిటీ సెక్రటరీలు ప్రతీ రోజు నీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా పైపులైన్లు లీకేజీలు ఉన్న యెడల తక్షణమే సరి చేయాలన్నారు. ఎక్కడైనా కలుషిత నీరు సరఫరా అయితే సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. వీధి దీపాల నిర్వహణ విషయమై వార్డు అమెనిటీస్ సెక్రటరీలు పర్యవేక్షణ చేయాలన్నారు. మరమ్మత్తులను గుర్తించి తక్షణమే బాగు చేయాలన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

ప్రజాశక్తి-మాడుగుల: ఎస్‌సి వర్గీకరణలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై మండలంలోని వొమ్మలి గ్రామం చిన్న ఎస్సీ కాలనీలో ఎంఆర్పిఎస్ మండల సీనియర్ నాయకుడు ఎలుకా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఎం ఎస్ పి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ఏలుసూరి ఘాటీలు మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఉప కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేవ్వటి నరింగరావు, మారుడుపూడి అప్పారావు, చేవ్వేటి అప్పారావు, కృష్ణ, ఎలకా జానీ పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి పని చేయుటకు లెక్చలర్ పోస్టులను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కెమిస్ట్రీ లెక్చరర్, కంప్యూటర్ సైన్స్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల నిమిత్తం అప్లికేషన్లు కోరుతున్నామన్నారు. కెమిస్ట్రీ లెక్చరర్ కొరకు ఎంఎస్సీ (కెమిస్ట్రీ) 55 శాతం ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ కొరకు ఎంఎస్సీ(కంప్యూటర్ సైన్స్) లేదా ఎంసిఎ, ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) అర్హత అన్నారు. ఫిజికల్ డైరెక్టర్ పోస్టుకు ఎంపిఈడి 55 శాతం పాస్ అయి ఉండాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 7వ తేదీ సాయంత్రం లోపు కళాశాల ఆఫీసులో అందజేయాలన్నారు. అభ్యర్థులు ఈ నెల 9న ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని చెప్పారు. డెమో, ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ఎంపికలు జరుగుతాయన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

-రూ.10వేల జరిమానా

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో గొట్టువాడ గ్రామం నుంచి వరాహనది నుండి అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకొని పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై రమణయ్య తెలిపారు. మండలంలో వరాహ, సర్ప నది పరివాహక ప్రాంతం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు.

మినీ గోకులాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి- పెదబయలు: పశువుల సంరక్షణ కోసం మినీ గోకులాలకు ఎస్టీ, ఎస్సి రైతులు సకాలంలో సచివాలయం పశు వైద్య సహాయకులకు తమ దరఖాస్తులు ఇవ్వాలని పశు సంవర్ధకశాఖ ఏడి రాజా రవికుమార్ తెలిపారు.స్థానిక పశు వైద్య కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెండు పశువుల గోకులానికి రూ.1,15 లక్షలు 90శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. నాలుగు పశువులకు 1.85 లక్షలు, ఆరు పశువులకు 2,30 లక్షలు ప్రభుత్వం ద్వారా సహాయం అందించనున్నట్లు తెలిపారు. అర్హులు ఆధార్, రేషన్ కార్డు, మూడుపాస్ ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రం భూమి పట్టా జెరాక్స్ కాపీలు సమర్పించాలన్నారు.

బాల్యవివాహాలతో అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో సీతంపాలెం గ్రామంలో సచివాలయ కార్యదర్శి జయప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం మిషన్ శక్తి వందరోజుల కార్యక్రమాల నిర్వాహణలో భాగంగా బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు హాజరై బాల్యవివాహాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించినా, పాల్గొన్నా చట్టరీత్యా నేరమన్నారు. ఆడపిల్లల చదువు అవనికే వెలుగని, వారిని చదివిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. సచివాలయ సిబ్బంది బ్యూలారాణి మాట్లాడుతూ, మిషన్ శక్తి వందరోజుల ప్రణాళికలో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కళ్యాణ్, ఎ.ఎన్.ఎమ్. ఆదిలక్ష్మి, సత్యవతి, ఒగన్వాడీ సిబ్బంది లక్ష్మీ, అమ్మాజీ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది

తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన

భీమిలి, మల్కాపురంలో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

ప్రజాశక్తి -భీమునిపట్నం :తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమని అంగన్వాడీ కార్యకర్త కె వెంకటలక్ష్మి అన్నారు. జివిఎంసి మూడోవార్డు తోటవీధి అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో హాజరైన తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ, తల్లి పాల వారోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం సంతోషి, ఆయా, ఆశా వర్కర్ పాల్గొన్నారు

ములగాడ : జివిఎంసి 58వ వార్డు ములగడ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ సలోమి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. బిడ్డ ఎదుగుదల, ఆరోగ్యానికి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా బ్యానర్ ప్రదర్శిస్తూ అవగాహన చేపట్టారు.

ఆశ్రమాల్లో విద్యార్థుల మరణాలను అరికట్టాలి

ప్రజాశక్తి -పాడేరు : ఐటిడిఏ పరిధిలో సుమారు 11 మండలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు గురుకుల కళాశాలలలో తరచు గిరిజన విద్యార్థులు అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ఈ ఏడాది రెండు నెలల్లో ఐదు మంది విద్యార్థిని, విద్యార్థులు చనిపోయారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్ శ్రీను, జీవన్ కృష్ణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ దృష్టికి తీసుకువచ్చారు. ఏజెన్సీ వ్యాప్తంగా ఆశ్రమాల్లో గిరిజన విద్యార్థుల మరణాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గూడెం మండలం సప్పర్ల బాయ్స్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి జర్త, సాముయేలు పచ్చకామర్లతో చనిపోయారన్నారు. డుంబ్రిగూడ మండలం సొవ్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఏడవ తరగతి చదువుతున్న లాజర్, కొయ్యూరు మండలం పెద్ద మాకవరం గర్ల్స్ స్కూల్ తొమ్మిదో తరగతి చదువుతున్న పాంగి అంజలి చనిపోయారని తెలిపారు. ఈ విద్యార్థుల మరణాలపై సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకుల కళాశాలలో హెల్త్ అసిస్టెంట్లను, ఎఎన్ఎంలను నియమించాలని కోరారు.

నేడు ఉచిత వైద్య శిబిరాలు

ప్రజాశక్తి -మాడుగుల : భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 4న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. స్థానిక విశాఖ డైరీ పాల కేంద్రం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని, డాక్టర్ సిస్ట బాల ఆదిత్య (ఆర్థోసర్జన్) పాల్గొంటారని, అన్ని రకముల కీళ్ల నొప్పులు, వాపులు వంటి దీర్ఘకాలిక సమస్యలకు తనిఖీలు నిర్వహించి, మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా అవసరమైన వారిని విశాఖపట్నం ఆసుపత్రికి తీసుకొని వెళ్లి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. వైద్య వివరాలకు :9885596567 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవలసినదిగా వెల్లడించారు.

గొలుగొండ: మండలంలోని కృష్ణదేవిపేట మరిడిమాంబ ఆలయం వద్ద ఈనెల 4న ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎముకలు, కళ్లు, ముక్కు, చెవి, గుండె, గైనిక్ వ్యాధులకు సంబంధించి విశాఖపట్నంకు చెందిన ప్రముఖ వైద్యులు హాజరై పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తహశీల్దార్ కార్యాలయం

బోసిపోయిన తహశీల్దార్ కార్యాలయం

పది రోజులైనా భర్తీ కాని తహశీల్దార్ పోస్టు

ప్రజాశక్తి-కోటవురట్ల:నిత్యం రద్దీగా ఉండే తహసిల్దార్ కార్యాలయం గడిచిన వారం రోజుల నుంచి నిర్మానుష్యంగా దర్శనమిస్తోంది సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బదిలీపై వచ్చిన తహసిల్దార్ వెంకటరమణ తిరిగి బదిలీపై వెళ్లి దాదాపు పది రోజులుగా కావస్తునా నేటికీ ఎవరిని నియమించ లేదు. డిప్యూటీ తహసిల్దారు మెడికల్ లీవ్‌లో ఉండటంతో ఆ బాధ్యతను సైతం రీసర్వే డిటీకి అప్పగించారు. దీంతో ఇన్చార్జి తాహసిల్దార్ గా ఎవరికి అప్పగించక పోవడంతో వివిధ సమస్యలపై వచ్చే రైతులు, ప్రజలు కార్యాలయానికి వచ్చి నిరాశగా వెనుతిరిగి వెళు _న్నారు.

మరిడిమాంబకు ఆభరణాల వితరణ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కృష్ణదేవిపేట గ్రామంలో మరిడిమాంబ అమ్మవారికి 50తులాల వెండి ఆభరణాలను దాతలు అందించారు. గ్రామానికి చెందిన తానారి శివ(ఆటో మెకానిక్), తానారి నాయుడు (ఎలక్ట్రిషన్) కుటుంబ సభ్యులు ఈ వెండి వస్తువులు చేయించి ఆలయ నిర్వాహకులకు అందించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు పండగ

గొలుగొండ:కృష్ణదేవిపేట గ్రామంలో మరిడిమాంబ అమ్మవారి పండుగను ఈ నెల 4న నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

చేపడుతున్న పనులు

జోగుంపేటలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని జోగంపేట గ్రామ పంచాయతీలో డ్రైనేజ్ కాలువలో పూడుకతీత పనులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ జువ్వల లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి రఘులు పారిశుధ్య పనులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చిట్ల అప్పారావు, జువ్వల దేవుడు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై 'ఎర్ర' జెండా...

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో: విశాఖ నగరానికి పర్యావరణ పరిరక్షణ కవచాలుగా కొండలనే చెప్పుకోవడం పరిపాటి. కొండలను ప్రకృతి సంపదగా చెప్పొచ్చు. వీటిని కార్పొరేట్‌లు, ప్రైవేట్ వ్యాపారుల దోపిడీకి పాలకులు వదిలేస్తూ జన జీవనాన్ని ప్రమాదంలో పడేసే చర్యలకు పాల్పడుతున్నారు. ఇదే జరిగితే కార్పొరేట్ల గుప్పెట్లోకి క్రమంగా వెళ్లిపోతే... ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడనుందని సిపిఎం తీవ్ర ఆందోళన చెందుతోంది. తాజాగా ఈ కార్పొరేట్ల కబంధ హస్తాల నుంచి ఈ కొండలను కాపాడుకోవాల్సిన అంశాలపై దృష్టిసారిస్తూ ఉద్యమానికి ఎర్రజెండా శ్రీకారం చుట్టింది.

విశాఖకు అండ ఈ కొండలే...

విశాఖ నగరంలోని సీతకొండ, ఎర్రకొండ, తొట్లకొండ, మచ్చకొండ, డాల్ఫిన్ నోస్, యారాడ కొండ, కైలాసగిరి కొండలు, రుషికొండ ఇలా చెప్పుకుంటూ నగరానికి రక్షణ వలయాలుగా ఉన్నాయి. పోర్టు కాలుష్యం, వాహనాల కాలుష్యం, పరిశ్రమల వ్యర్థాలు, సముద్ర కాలుష్యాన్ని ఈ కొండలు ఎంతో కొంత తగ్గించగల్గిన పరిస్థితులు లేకపోలేదు. రుషికొండపై గత ప్రభుత్వ హయాంలో పర్యావరణ విధ్వంసం జరిగిన సంగతి తెలిసిందే. మధురవాడ ఐటి హిల్స్ ఏరియాలోనూ కొన్ని కొండలను అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. విశాఖ అనగానే పారిశ్రామిక కాలుష్యం షరామామూలే. ఉమ్మడి జిల్లాలో ఫార్మా కంపెనీల నుంచి వెలువడే వ్యర్థాలతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది. నగరంలో విశాఖ పోర్టు నుంచి వెలువడే బొగ్గు కాలుష్యం కూడా నగర జీవనంపై దాడి చేస్తూనే ఉంది. ప్రత్యామ్నాయంగా కొండలు ఎంతో కొంత కాపాడుతున్నాయన్నది వాస్తవం. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ పర్యావరణానికి దెబ్బతీసే చర్యలు నానాటికీ పెరుగుతున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో కబళించే కుట్రలు...

గ్రామాల్లో కొండలను సైతం కరిగించే కుట్రలకు పాలకులు పాల్పడుతున్నారు. తాజాగా విశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులవాడ ప్రాంతంలోని ఇచ్చాపురం, చిన్నయ్యపాలెం, ఎస్‌టి కాలనీ, రేగాని గూడెం, గొల్లలపాలెం వద్ద గిరిజనులు జీవనం సాగించే కొండపై క్వార్ట్జైట్ మైనింగ్ తవ్వకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు మంజూరు చేశాయి. దీంతో సిపిఎం పోరాటానికి సిద్ధమై వారం రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతూ అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడం హర్షణీయం. సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన ఇటీవల కాలంలో కుసులవాడ సర్వే నెం.104లో క్వార్ట్జైట్, రఫ్‌స్టోన్ గ్రావెల్‌ను కొండపై మైనింగ్ అనుమతులను రద్దుచేసి గిరిజన జీవనాన్ని రక్షించాలని, గ్రామీణ ప్రాంతాల్లో కొండలను రక్షించాలన్న డిమాండ్‌తో నగరం, ఆనందపురంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం అభినందనీయం. గిరిజనులు సాగు చేసుకునే జీడిమామిడి, కొబ్బరి, ఇతర ఆహార ఫలసాయం తీవ్రస్థాయిలో దెబ్బ తింటుందని మైనింగ్‌ను, క్వార్ట్జైట్ తవ్వకాలపై ఈనెల 28న జరుగనున్న పబ్లిక్ హియరింగ్‌ను ఆపాలన్న డిమాండ్‌ను సిపిఎం పోరాడుతోంది. భీమిలి ఎర్రమట్టి దిబ్బలను ధ్వంసం చేసేందుకు కొంతమంది పాల్పడడంపైనా ఎర్రజెండా పోరుబాటు సాగిస్తోంది. మైనింగ్, ఇసుక దందాలే ప్రధాన అజెండాగా ప్రధాన రాజకీయ పార్టీల అజెండా కావడంపై సిపిఎం కన్నెర్రజేస్తోంది.

అంతటా సిఆర్‌జెడ్ ఉల్లంఘ'ను'లే...

ఇప్పటివరకూ కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సిఆర్‌జెడ్) నిబంధనలను ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదు. ఇష్టారాజ్యంగా భవనాలను తీరం వెంబడి నిర్మాణాలు చేపడుతూ రూ.కోట్లకు పడగలెత్తుతున్నా గత, ప్రస్తుత ప్రభుత్వాలకు పట్టడం లేదు. రాజకీయ నాయకుల ప్రమేయంతో పెదవాల్తేరు ఆర్టీసీ బస్‌డిపో వద్ద జాలారిపేట జంక్షన్‌లో భారీ భవనాలను నిర్మించుకోవడం సైతం సిఆర్‌జెడ్ ఉల్లంఘనలే. ఇవన్నీ చూస్తూనే జివిఎంసి, విఎంఆర్‌డిఎ పాలకులు కాలం గడిపేస్తున్నారు. ఎర్రమట్టి దిబ్బల తవ్వకాలను సైతం అడ్డుకోలేని స్థితి అధికారుల్లో కొనసాగుతోంది. విశాఖ ఆర్‌కెబీచ్ నుంచి భీమునిపట్నం వరకూ తీరం వెంబడి హోటళ్లు, రెస్టారెంట్‌లు, రిసార్టులు, పెద్ద పెద్ద భవనాలను రాజకీయ పెద్దల సహకారంతో కార్పొరేట్‌లు తీరాన్ని గుప్పెట పెట్టుకున్నారు. వీటిపై విచారణ జరిగి తీరం, కొండలను పరిరక్షించాలన్న డిమాండ్ ప్రజల నుంచి వినిపిస్తోంది.

పరామర్శిస్తున్న లోకనాథం, జగ్గునాయుడు, జ్యోతీశ్వరరావు

వెంకటేశ్వరరావుకు సిపిఎం నేతల పరామర్శ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డు మాజీ ఉద్యోగి జ్యేస్త్య వెంకటేశ్వరరావును సాగర్‌నగర్‌లోని అతని నివాసంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, విశాఖ పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు శనివారం మధ్యాహ్నం పరామర్శించారు. జులై 27న వెంకటేశ్వరరావు కుమారుడు రణధీర్ అనారోగ్యంతో మృతిచెందారు. వెంకటేశ్వరరావు కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన భార్య వసంత, కుమార్తె సమంతను పార్టీ నాయకత్వం కలిసి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని ఓదార్చారు.

రక్తదానం చేస్తున్న ఇండియన్ బ్యాంకు అధికారులు, సిబ్బంది

ఇండియన్ బ్యాంక్ రక్తదాన శిబిరం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఇండియన్ బ్యాంక్ 118వ సంస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఇండియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జోనల్ మేనేజర్ అవధేష్ కుమార్ పుర్బే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాంక్, జోనల్ ఆఫీసు ఆధ్వర్యాన నిర్వహించిన పలు కార్యక్రమాలను వివరించారు. సామాజిక ప్రయోజనాలు, నిర్వహణ కోసం ఇండియన్ బ్యాంక్ ఎల్లప్పుడూ ముందు నిలుస్తుందన్నారు. బ్యాంక్ సంస్థాపక దినోత్సవం సందర్భంగా బ్యాంక్ సిబ్బందికి, వారి పిల్లల కోసం పలు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇండియన్ బ్యాంక్ శాఖల మేనేజర్లు, సిబ్బంది పాల్గొని స్వచ్ఛందంగా రక్త దానం చేశారు.

అవయవదానంతో మరణానంతర జీవనం

అవగాహన ర్యాలీ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్/ సీతమ్మధార : మరణానంతరం జీవించే అవకాశం అవయవ దానంతోనే కలుగుతుందని, ప్రతిఒక్కరూ అవగాహన కలిగి అవయవ దానానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా అఖిల భారత శరీర అవయవదాన సంఘం, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ నేతత్వంలో అవయవదానంపై అవగాహనకు నిర్వహించిన ర్యాలీని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అవయవ దానంపై ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ప్రభుత్వం ఆగస్టు 3న జాతీయ అవయవదాన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ప్రజలలో అవయవ, శరీర దానంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు .ఇటువంటి కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జివిఎంసి గాంధీ విగ్రహం నుండి ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీ వరకు ర్యాలీ సాగింది. అనంతరం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో అవగాహన సదస్సులో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద మాట్లాడుతూ మరణం తరువాత కూడా జీవించాలి అంటే అవయవ దానం చేయండని కోరారు. ఎఎంసి అనాటమీ విభాగ అధిపతి డాక్టర్ రవీంద్ర కిషోర్ మాట్లాడుతూ అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంచుకోవాలన్నారు. బ్రహ్మకుమారీస్ ప్రతినిధి, సంస్థ ట్రస్టి రమ మాట్లాడుతూ జనన, మరణాలకు మతం లేదని, ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో అవయవ దానం చేయాలని కోరారు. రక్తదాన ఉద్యమ కర్త పి.వినోద్‌బాలు మాట్లాడుతూ రక్తదానం, అవయవదానం ఎంతో ఉత్కృష్టమైనవని, వీటి వెనుక నిజమైన దైవత్వం ఉందన్నారు. అభిప్రాయపడ్డారు. వయవదాతల సంఘం వ్యవస్థాపకులు గూడూరు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ, జీవన్‌దాన్ వెబ్‌సైట్‌లో అవయ దానం కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యకమంలో అవయవ దాతల సంఘం కార్యదర్శి ఎస్. బాబురావు, డాక్టర్ ఎస్.కరుణ రాజు, ఫణి, ఎఎంసి ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

చీఫ్ ఇంజినీర్ రవికృష్ణ సేవలు విలువైనవి

రవికృష్ణను సత్కరిస్తున్న కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పి.రవికృష్ణరాజు సేవలు ఎంతో విలువైనవని జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొంప చంద్రమౌళి అన్నారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో అసోసియేషన్ ఆధ్వర్యాన రవికృష్ణరాజును శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ, రవికృష్ణరాజును ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరూ పని చేయాలన్నారు. జివిఎంసి ఇంచార్జి చీఫ్ ఇంజినీర్ ఎం.వినయకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సన్మాన గ్రహీత రవికృష్ణ రాజు మాట్లాడుతూ సభ్యులకు, తనకు సహాయ సహకారాలు అందించిన ఉద్యోగస్తులకు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఎస్ఇ కెవిఎన్.రవి, అసోసియేషన్ చైర్మన్ ఆర్.జగన్నాథం, కన్వీనర్ రాజాన వెంకటరావు, ప్రధాన కార్యదర్శి రంధి సాధురావు, ఉపాధ్యక్షులు పిఎస్.ప్రసాద్, పి.ఎ.రాజు, జి.దేముడు, సలహాదారులు పైలా కృష్ణారావు, ఆర్ఎ.నాయుడు, నాగరాజు, పూర్ణచంద్రరావు, కోశాధికారి నరసింగరావు, ఆడిటర్ ఎస్.రవీంద్ర, జాయింట్ సెక్రటరీ పిల్లా సూరిబాబు, ఎంవి.సత్యనారాయణ, గణేష్, టి.లక్ష్మారెడ్డి, జాయింట్ ట్రెజరర్ ఎస్.శ్రీనివాస్, అధిక సంఖ్యలో కాంట్రాక్టర్లు హాజరయ్యారు.

విసిసి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు

బ్యాగ్‌లు అందజేస్తున్న 'కన్సర్న్' డాక్టర్ జోన్, విసిసి ప్రతినిధులు

ప్రజాశక్తి- విశాఖపట్నం : మధురవాడ జోన్‌లోని వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ పరిధిలోని 60 మంది పేద విద్యార్థులకు కన్సర్న్ సంస్థ స్కూల్ బ్యాగులు వితరణ చేసింది. కొమ్మాది జోస్ ఎవేన్యూలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు బ్యాగులు అందజేసిన కన్సర్న్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పికె. జోస్ మాట్లాడుతూ సంస్థ ద్వారా నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశ్యంతో ప్రచారం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బ్యాగ్‌లు, ల్యాప్‌టాప్‌లు, పాఠశాల భవన మరమ్మతులు వంటి పనులు చేస్తున్నామన్నారు. అలాగే సంస్థ ద్వారా మహిళలకు డ్రైవింగ్, టైలరింగ్ శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు బాగా చదివి, నైపుణ్యాన్ని పెంచుకుని భవిష్యత్‌ను చక్కదిద్దుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మంగపతి మాట్లాడుతూ కష్టమైనా ఇష్టంతో చదువుకుంటే, సమాజానికి మేలు చేసేందుకు దోహదపడుతుందన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ విశ్రాంత ఇంగ్లీష్ ప్రొఫెసర్ భాస్కరదేవి మాట్లాడుతూ, తనకు 13ఏళ్లకే బాల్య వివాహం జరిగినా, కుటుంబసభ్యులతో పోట్లాడి ఓపెన్ స్కూల్‌లో చదువుకుని ప్రొఫెసర్ స్థాయికి ఎదగానన్నారు. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమనడానికి తన జీవితమే ఒక నిదర్శనమన్నారు.. విసిసి వ్యవస్థాపకులు డాక్టర్ కె. రమాప్రభ మాట్లాడుతూ మధురవాడ జోన్‌లో నిర్వహిస్తున్న 17 క్లబ్బుల్లో పిల్లలకు బాల్యం నుంచే విలువలతో కూడిన విద్య, ఆటలు, సాంస్కృతిక అంశాలను నిర్వహిస్తున్నామన్నారు. విసిసి చిన్నారులకు చేదోడుగా నిలిచిన కన్సర్న్ సంస్థ డాక్టర్ జోస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కె 2, కె 1 కాలనీలు, మారికవలస, పరదేశిపాలెం, కొమ్మాది, శారదానగర్, అయ్యప్పనగర్‌కు చెందిన విద్యార్థులకు బ్యాగ్‌లు అందజేశారు. కార్యక్రమంలో విసిసి జోన్ కన్వీనర్ డి.కొండమ్మ, ఉపాధ్యక్షురాలు డి. శైలజ, ఐద్వా నాయకులు భారతి, పద్మ, పుష్ప విసిసి వాలంటీర్స్ దేవి, తేజ, వాసవి, మౌనిక, సుస్మిత, లలిత, లీల పాల్గొన్నారు.